వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 09, జూలై 2024 | 16 పేజీలు


# ప్రతి ఇంటి నుంచి ఒక ఇన్నోవేటర్ తయారు కావాలి



జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.

*ములుగు జిల్లా ప్రభాతవార్త :*

ప్రతి ఇంటి నుంచి ఒక ఇన్నోవేటర్ తయారు కావాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. పేర్కొన్నారు. ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్ ఆవిష్కరించి నూతన ఆవిష్కరణలకు ములుగు జిల్లా వేదికగా నిలవాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంపై జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్

2 లో..




# ములుగులో భూముల ధరలకు రెక్కలు

**ఎకరాకు రూ.3 కోట్ల నుండి రూ.10 కోట్లు**

**ములుగు జిల్లాకు సమ్మక్క సారలమ్మ పేరు**

**కన్సాం కావడంతో మళ్లీ పుంజుకున్న రియల్ ఎస్టేట్**

**ములుగు మున్సిపాలిటి ఏర్పాటు గవర్నర్ ఆమోదం**

**కుప్పలు తెప్పలుగా ఏర్పాటు జరుగుతున్న వెంచర్లు**

**పెరుగుతున్న భూములు, ప్లాట్‌ల క్రయ విక్రయాలు**

**భూ యజమానులకు, రియల్ వ్యాపారులకు కాసుల వర్షం**

*ములుగు, జూలై 8, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా కేంద్రంలోని వ్యవసాయ, వ్యవసాయేతర భూముల ధరలకు మళ్లీ రెక్కలు వచ్చాయి. ఇన్ని రోజులు ములుగు జిల్లా ఉంటుందా ? ఊడుతుందా ? అనే సందిగ్ధం లో ప్రజలు ఉండటంతో భూముల క్రయ విక్రయాల్లో కొంత స్తబ్ధత ఏర్పడింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్ట్రంలో 33 జిల్లాల అవసరం లేదని జిల్లాలను కుదిస్తారనే ప్రచారం జరిగింది. అందులో ములుగు జిల్లా కూడా ఉంటుందని, దీనిని కూడా రద్దు చేస్తారనే దుష్ప్రచారం జరుగడంతో భూముల కొనుగోళ్లు, అమ్మకాలు మందకోడిగా సాగాయి. ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన సమయంలో కేవలం 10 జిల్లాలు మాత్రమే ఉండటం జరిగింది. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు పాలన మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో రాష్టంలో పది జిల్లాలను 33 జిల్లాలు విభజించారు. ములుగు జిల్లాను 33 ఫిబ్రవరి, 2019 వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ ఏర్పాటు చేశారు. అప్పటి నుండి ములుగు జిల్లాలో భూములు, ప్లాట్‌ల ధరలకు రెక్కలు వచ్చాయి. ఒక ఎకరానికి లక్షల్లో ధర ఉండగా జిల్లా ఏర్పాటుతో ఒక ఎకరం ధర కోట్లల్లోకి వెళ్లిపోయింది. ములుగు జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న భూముల వ్యవసాయ భూముల ధరలు ఒకే సారి కోట్ల లోకి వెళ్లిపోయాయి. జిల్లా కేంద్రం కావడం కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలతో పాటు వివిధ శాఖ ల కార్యాలయాలు, అధికారులు రావడంతో భూములు, ప్లాట్‌ల విలువ ఒకేసారి పెరిగి పోయాయి. జిల్లా ఏర్పాటు ప్రారంభంలోనే ఒక ఎకరానికి రోడ్డు సమీపంలోని భూములకు మినిమం రూ. 2 కోట్లు మాగ్జిమిమ్ రూ. 5 కోట్ల వరకు పెరిగపోయాయి. జిల్లా ఏర్పాటు జరుగడంతోనే రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్‌లు ప్రారంభించారు, ప్లాట్ వ్యాపారం మొదలు పెట్టారు. ములుగు జిల్లా కేంద్రంలో పాటు మండలాలు, జాతీయ రహదారులు, ప్రధాన రహదారుల వెంట ప్లాట్‌ల వెంచర్లు ఏర్పాటు జరిగి అమ్మకాలు జరిగాయి. అప్పటి వరకు ఎందుకు




పనికిరాని భూములు ములుగు జిల్లా ఏర్పాటుతో భూముల ధరలు కోట్లలో పెరిగిపోయాయి. 2019 వ సంవత్సరం నుండి 2023 నవబంబర్ వరకు రియల్ ఎస్టేట్ వ్యాపారం మూడు పువ్వులు, అరు కాయలుగా కొనసాగింది. రోడ్డు వెంట ఉన్న వ్యవసాయ భూములు, కొద్దిగా లోపలికి ఉన్న వ్యవసాయ భూములకు సైతం కోట్లాది రూపాయల ధరలు పలికాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల వరకు ఎకరం భూమికి ఏరియాను బట్టి రూ. 3 కోట్ల నుండి 8 కోట్ల వరకు ధరలు పెరిగిపోయాయి. భూములు కావాలన్నా దొరకని పరిస్థితి నెలకొనడంతో రైతుల భూములకు డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగి తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పడిపోయి కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీనితో రాష్ట్రంలో ఉన్న 33 జిల్లాలను కుదిస్తారని, అందులో ములుగు కూడా ఉందనే దుష్ప్రచారం కొనసాగింది. దీనితో ములుగు జిల్లా కేంద్రంతో పాటు, మల్లంపల్లి, జంగాలపల్లి, వెంకటాపూర్ తదితర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ మందకోడిగా సాగింది. తిరిగి రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లాను సమ్మక్క సారలమ్మ జిల్లాగా మారుస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల కావడం, గ్రామ సభలు ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతుండటంతో మళ్లీ రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకుంది. ములుగు జిల్లా కేంద్రంలో రియల్ ఎస్టేట్ వెంచర్లు ఏర్పాటు జరిగి, గజానికి రూ. 10 వేల నుండి 30 వేల వరకు ప్లాట్ల అమ్మకాలు జరుగుతున్నాయి. అలాగే గట్టమ్మ పల్లె నుండి జంగాలపల్లి వరకు జాతీయ ప్రధాన రహదారి వెంట ఉన్న వ్యవసాయ భూములకు రూ. 4 కోట్ల నుండి 10 కోట్ల వరకు ధర పలుకుతుంది. గత వారం రోజులుగా భూములు, ప్లాట్ల అమ్మకాలు కొనుగోళ్లు ఊపందుకున్నాయి.

**ములుగు మున్సిపాలిటీకి గవర్నర్ ఆమోదం...**

ములుగు జిల్లా కేంద్రం మున్సిపాలిటీగా ఏర్పాటు కానుంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ రాధాక్రిష్ణన్ ములుగు మున్సిపాలిటీ బిల్లును ఆమోదించారు. ప్రస్తుతం ఇప్పటి వరకు ములుగు జిల్లా కేంద్రం గ్రామ పంచాయతీగా కొనసాగుతుండగా, గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ములుగును మున్సిపాలిటిగా ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. ములుగు, జీవంతరావు పల్లె, బండారుపల్లి గ్రామాలకు చెందిన 16,533 మంది జనాభాతో ములుగు గ్రామపంచాయతీ మున్సిపాలిటీగా ఏర్పాటు జరుగనుంది.

# ప్రతి ఇంటి నుంచి ఒక ఇన్నోవేటర్ తయారు కావాలి

మొదటి పేజి తరువాయి



ప్రతి ఇంటి నుంచి ఒక ఇన్నోవేటర్ తయారు కావాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. పేర్కొన్నారు. ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్ ఆవిష్కరించి నూతన ఆవిష్కరణలకు ములుగు జిల్లా వేదికగా నిలవాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంపై జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. చదువు, వయస్సుతో పనిలేదని, ప్రతి ఒక్కరూ ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు చేపట్టాలని సూచించారు. విద్యాశాఖ అధికారులతో పాటు పలు శాఖల అధికారులు పాఠశాలలతో పాటు గ్రామాల్లో ఈ కార్యక్రమం పై విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రస్తుత సంవత్సరంలో జిల్లాలోని ఔత్సాహికులు ఆవిష్కరణలతో తమ ప్రతిభకు పదును పెట్టే అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పింస్తున్నదని పేర్కొన్నారు. ఆగష్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవ వేడకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. గ్రామీణుల ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయరంగ ఆవిష్కరణలు, సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణలతో పాటు తదితర ఆవిష్కరణలను ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. వాటికి సంబంధించిన ప్రదర్శనకు గల రెండు నిమిషాల వీడియో, ఆవిష్కరణలకు సంబంధించిన నాలుగు ఫోటోలు, 100 పదాలతో రాసి ఆసక్తి గల వారు తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ వాట్సాప్ నంబర్ 9100678543కు పంపాలని సూచించారు. వృత్తి, ఊరుపేరు, జిల్లా పేరుతో వివరాలతో ఆగష్టు 5వతేదీలోగా పంపిచాలని పేర్కొన్నరు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ, సిహెచ్. మహేందర్, జిఆర్‌డిఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా అధికారులు, ఈడికెం. దేవేందర్, టిఎస్ఐసి జిల్లా కోఆర్డినేటర్ దుప్పటి భరత్ తదితరులు పాల్గొన్నారు.

# నత్తనడకన ప్రాజెక్టు కాలువ పనులు

**-మూడు నెలలు కావస్తున్న ముందుకు సాగని మరమ్మత్తులు**

**-నాణ్యతలేని ఇసుకతో మోరీల నిర్మాణాలు**

**-పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు**

*రేగొండ, జూలై 8, ప్రభాతవార్త*

వ్యవసాయాన్ని లాభాల బాటలో తెప్పించేందుకు రైతులను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న లక్ష్యం కాంట్రాక్టర్ల అవినీతి అధికారుల నిర్లక్ష్యం మూలంగా నీరుగారి పోతుంది. వర్షాకాలం ప్రారంభానికి ముందే మరమ్మత్తు పనులు పూర్తి కావల్సినప్పటికి కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం మూలంగా ఇప్పటికి పనులు కొనసాగుతూనే ఉన్నాయి. నత్త నడకన పనులు చేస్తుండడంతో శంకుస్థాపన చేసి మూడు నెలలు పూర్తికావస్తున్న పనులు పూర్తికాక పోవడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే భూపాలపల్లి నియోజకవర్గంలోని శాంపేట మండలం పెద్దకోడపాకలో ఉన్న ప్రాజెక్టు చెరువు నుంచి రేగొండ మండలం రాజక్క పల్లి, చిన్నకొడెపాక, దామరంచపల్లి, చెన్నాపూర్, రూపిరెడ్డిపల్లి, దమ్మన్నపేట వరకు ఉన్న 10





కోట్ల 20 లక్షల రూపాయలను మంజూరు చేసింది. గత మూడు నెలక క్రితం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మరమ్మత్తులు పనులు చేపట్టాలని వర్షాకాలం ప్రారంభానికి ముందే పనులు పూర్తి చేయాలని కాంట్రాక్లర్లను, అధికారులను ఆదేశించారు. అయినప్పటికి అధికారులు ఎమ్మెల్యే ఆదేశాలను బేఖాతారు చేయకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టు చెరువు నుంచి కాలువ సూమారు 15 కిలోమీటర్లు మేర మరమ్మత్తులు పనులు చేపట్టాల్సి ఉంది. మధ్య మధ్యలో పిల్ల కాలువల నిర్మాణాలు, చెక్ డ్యాములు, మోరీల నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. ప్రాజెక్టు కాలువ సిసి పోయిన చోట కొత్త సిసి వేయాల్సిన అవసరం ఉంది. కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారంతో పాటు పిచ్చి మొక్కలు తొలగించాల్సిన అవసరం ఉన్నప్పటికి ఇప్పటివరకు పనులు పూర్తిగా చెత్తాచెదారంతో పిచ్చి మొక్కలు తొలగించాల్సి ఉంది. కాల్వకు ఇరుపక్కల జంగల్ కటింగ్ చేసి మొరం పోయాలి. కానీ సదర్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా ఇప్పటివరకు కాలువలో తట్టెడు మట్టి కూడా తొలగించలేదు. అక్కడక్కడ చెక్ డ్యాములు, తూములు, మోరీల నిర్మాణాలు మాత్రమే చేపట్టారు. భారీ వర్షాలు కురిస్తే మరమ్మత్తు పనులకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. మరమ్మత్తులు పూర్తి చేయకపోతే ఈ ఏడాది కూడాఈ కాలువలో నీళ్ల రాక పంట పొలాలు ఎండిపోయే పరిస్థితి దాపురించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నాణ్యతలేని ఇసుకతో నిర్మాణ పనులు ప్రభుత్వం 10 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తే నాణ్యత లేకుండా కాంట్రాక్టర్ పనిచేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపణలు వెల్లవెత్తుతున్నాయి. మండలంలోని ప్రాజెక్టు కాలువ పనులు నాణ్యత లోపంగా నిర్మిస్తున్నారని అధికారులకు రైతులు ఫిర్యాదు చేసినప్పటికి అధికారులు పట్టించుకోవడంలేదని అన్నదాతు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టు కాలువ పక్కన ఉన్న చలివాగులో దొరికే నాసిరకం ఇసుకతో మరమ్మత్తు పనులు చేపడుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం సంబంధిత డీఈకి చెప్పిన్పటికి పట్టించుకోవడంలేదని రైతులు తెలిపారు. నాసికరం ఇసుక వాడడం వల్లమూడు నాలుగు చెక్ డ్యాములు, తూములు, మొరీలు పగుల్లు పట్టే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సదర్ కాంట్రాక్టర్‌పై చర్య తీసుకొని నాణ్యత గత ఇసుకతో మరమ్మత్తు పనులు చేపట్టాలని రైతన్నలు కోరుతున్నారు.

**పనులు ఆలస్యం అవుతుంది వాస్తవమే...**

**-ఇరిగేషన్ డీఈ గిరిధర్**

పనలు ఆలస్యం అవుతుంది వాస్తవమే. కాంట్రాక్టర్ ఎంత చెప్పినా పనులు చేయించడం లేదు. మరమ్మత్తు పనులు కాబట్టి లేబర్ దొరకడం లేదని కాంట్రాక్టర్ చెప్తున్నాడు. అయిన్పటికి వెంటపడి పనులు చేపించేందుకు కృషి చేస్తున్నాను. నాసిరకం ఇసుక వాడింది వాస్తవమే. దగ్గరుండి మళ్లీ మేమే గోదావరి ఇసుకను తెప్పించి పనులకు వాడుతున్నాం. ఎలాంటి నాసిరకం మెటీరియల్ వాడకుండా నాణ్యతగా పనులు చేపిస్తాం.

గూడూరు వార్త
గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# ఏకలవ్య పాఠశాల భవన నిర్మాణ పనులు ప్రారంభం

*గూడూరు, జూలై 8, ప్రభాతవార్త*

గూడూరు పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో ఏకలవ్య పాఠశాల భవన సముదాయ నిర్మాణ పనుల్లో భాగంగా నిర్మాణస్థలంలో చెట్ల తొలగింపు ప్రక్రియకు సోమవారం శ్రీకారం చుట్టారు. ఏకలవ్య భవన సముదాయ నిర్మాణం కొరకు ప్రభుత్వం కేటాయించిన స్థలంపై వివాదం చెలరేగగా ఇది తమ భూమి అంటూ గిరిజన కుటుంబాలు కొన్ని కోర్టును ఆశ్రయించాయి. భవన సముదాయ నిర్మాణం కొరకు ప్రభుత్వం రూ.36 కోట్లు మంజూరు చేయగా పనుల బాధ్యతను టెండర్ ద్వారా దక్కించుకున్న గ్లోబ్ ఇన్‌ఫ్రా కన్‌స్ట్రక్షన్ కంపెనీ వారు పనులు చేపట్టే ప్రయత్నం చేసినప్పుడల్లా గిరిజన కుటుంబాలు అడ్డుకుంటున్నాయి. గత సంవత్సరం అసెంబ్లీ ఎన్నికల ముందే అప్పటి గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ చేతుల మీదుగా భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయగా అదేరోజు గిరిజన కుటుంబాలు గొడవకు దిగగా ఒక మహిళ ఆత్మహత్యాయత్నం కూడా చేసింది. భూమిని సర్వే చేసి గురుకులం సొసైటీకి అప్పగించిన నాటి నుండి కూడా గిరిజన కుటుంబాలు ఈ వ్యవహారాన్ని అడ్డుకుంటూ వస్తున్నాయి. ఈ వివాదంపై ఉన్నతాధికారులు కూడా దృష్టి సారించి స్థల సందర్శన చేయడం, గిరిజనులతో మాట్లాడడం చేసారు. తాజాగా గత నెల 27న ఏటూరునాగారం ఐటిడిఏ పిఓ చిత్రామిశ్రా తన మండల పర్యటనలో భాగంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించినపుడు ఏకలవ్య భవన సముదాయ నిర్మాణ వివాదంపై కూడా సమీక్షించారు. గిరిజన కుటుంబాలను పిలిపించి మాట్లాడారు. ఆ తర్వాత



చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఎట్టకేలకు సోమవారం నిర్మాణ పనుల దిశగా కదలిక మొదలు పెట్టారు. తొలుత నిర్మాణస్థలాన్ని శుభ్రం చేసే పనులకు సోమవారం శ్రీకారం చుట్టగా ఎలాంటి అవాంతరాలు ఎదురవకుండా పోలీసు బందోబస్తు మధ్య ఆ పనులు చేపట్టారు. కాగా తమకు న్యాయం చేయాలంటూ నిర్మాణ పనులను అడ్డుకుంటున్న గిరిజన కుటుంబాల వారు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్‌ను ఆశ్రయించినట్లు తెలిసింది. స్థలం శుభ్రం చేసే పనులను ఆర్డీఓ రాజ్యలక్ష్మి, డిఎస్పీ తిరుపతిరావు, తహసిల్దార్ స్వేత, డిటి కోమల, సిఐ బాబురావు, ఎస్ఐ నగేష్‌ల పర్యవేక్షించారు.

# వంతెనపై గుంతలు పూడ్చించండి

*గూడూరు, జూలై 8, ప్రభాతవార్త*

గూడూరు మండలంలో జాతీయ రహదారిపై ఉన్న రాళ్లవాగు వంతెనపై రోడ్డు మళ్లీ గుంతలు పడింది. ప్రతినిత్యం వాహనాల రద్దీ ఎక్కువగా ఉండే ఈ మార్గంలో ఉన్న ఈ వంతెనపై నెలకొన్ని ఉన్న ఈ పరిస్థితిపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని వాహనదారులు కోరుతున్నారు. నర్సంపేట-మహబూబాబాద్ మధ్య కంబాలపల్లి నుండి మంగళవారిపేట వరకు ఎన్‌హెచ్-365 జాతీయ రహదారి నిర్మాణ సమయంలో ఈ రోడ్డుపై ఉన్న పాత కల్వర్టులు, వంతెనలకు అన్నీ తొలగించి కొత్తవాటిని నిర్మించినప్పటికీ గూడూరు-భూపతిపేట మధ్యలోని రాళ్లవాగు వంతెనను మాత్రం ముట్టుకోకుండా అలాగే వదిలేసారు. ఆర్‌అండ్‌బి రహదారి జాతీయ రహదారిగా అభివృద్ధి చెందినప్పటికీ ఈ వంతెనను ఆ స్థాయిలో పునరుద్దరించకపోవడం విచారకరమని మొదటి నుండి విమర్శలు వినిపిస్తున్నా ఇప్పటికీ అదే వంతెన దిక్కుగా మారింది. ఈ వంతెనకు ఇంకా లైఫ్ ఉందని అందుకే కొత్త వంతెన నిర్మాణాన్ని రహదారి నిర్మాణ అంచనాల్లో చేర్చలేదని అప్పట్లోనే ఇంజనీరింగ్ అధికారులు సెలవిచ్చారు. కొత్త వంతెన నిర్మాణం మాట ఎలా ఉన్నా ఉన్న వంతెన నిర్వహణ పనులపైనన్నా అధికారులు దృష్టి సారించాలని వాహనదారులు కోరుతున్నారు. జాతీయ రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నప్పటి నుండి కూడా ఈ వంతెనపై రోడ్డు గోతులు పడడం అధికారులు అక్కడ



తాత్కాలిక మరమ్మతులు చేయించడం మళ్లీ కొంతకాలానికే గోతులు పడడం పరిపాటిగా మారిపోయింది. ఇప్పుడు మళ్లీ అదే పరిస్థితి నెలకొనిఉంది. గతంలో ఈ వంతెన రెయిలింగ్ ధ్వంసం కాగా దానిని పునరుద్దరించిన సమయంలోనే వంతెనపై బిటి కూడా వేసారు. కాగా ప్రస్తుతం వంతెనపై రోడ్డు గుంతలు పడి ఆటోలు, కార్లు, ద్విచక్రవవాహనాలు నడిపే వారికి ఇబ్బందికరంగా మారింది. ప్రస్తుత వర్షాకాలంలో కూడా వాహనదారులను ఈ గుంతలు మరింత ఇబ్బంది పెట్టే పరిస్థితి ఉంటుందని అంటున్నారు. ఎన్‌హెచ్ అధికారులు ఈ సమస్యపై సాగదీయకుండా వెంటనే వంతెన రోడ్డుపై ఏర్పడిన గుంతలు పూడ్చించి వాహనదారులకు అసౌకర్యాన్ని తొలగించాలని కోరుతున్నారు.

# ముసురుతున్న వ్యాధులు

## -వానకాలం రోగాలకు అవకాశం

## -రోగులతో కిటకిటలాడుతున్న ఆసుపత్రులు

*పరకాల- ప్రభాతవార్త*

ఎండల ముప్పు నుండి కోలుకున్న ప్రజలకు వానాకాలంతో సీజనల్ వ్యాధులు ముప్పు ముంచుకొస్తుంది. వానాకాలం రోగాలకు అనుకూల సమయం, ప్రధానంగా పారిశుద్ధ్య నిర్వాహణ పరిసరాల అపరిశుభ్రతతో పాటు కలుషిత నీటితో ఎక్కువ రోగాలు వస్తుంటాయి. పారిశుద్ధ్యం, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతపై అంతంత మాత్రమే అవగాహనతో సీజనల్ వ్యాధుల ముప్పు పొంచి ఉంది. ప్రతి సంవత్సరం జూన్ నుండి సెప్టెంబర్ వరకు ప్రజలు సీజనల్ వ్యాధులు బారిన పడుతున్నారు. అప్పటికప్పుడు ఉష్ణోగ్రతలు పెరగడం... వెంటనే భారీ వర్షం కురవడం లాంటివి వాతావరణంలో మార్పులు, చెర్వులు చోటు చేసుకోవడంతో ప్రజలు వ్యాధుల భారిన పడుతున్నారు. దీంతో రోగులు పరకాల ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరళి వస్తున్నారు. ప్రతి రోజు కూడా ఓపి 150 నుండి 200 వరకు రావడం గమనార్హం. ఆసుపత్రిలో బెడ్లు పేషెంట్లతో కిక్కిరిసి పోతున్నాయి. ఇక్కడే కాకుండా ప్రయివేటు ఆసుపత్రిలలో కూడా పలు రోగాలతో ప్రజలు చికిత్స పొందుతున్నారు. దీనికి సీజినల్ వ్యాధులు తోడైతే పరిస్థితి తీవ్రంగా మారే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే అధికార యంత్రాంగం సీజనల్ వ్యాధులు నివారణకు ప్రణాళిక సిద్ధం చేస్తుంది.

**-పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానం....**

గ్రామాలలో పారిశుద్ధ్య న్విహణ అధ్వాన్నంగా ఉంది. ప్రధానంగా గ్రామాల్లో సర్పంచ్‌లు లేకపోవడంతో పాటు ఇటీవలే ఎంపిటిసి, జడిపిటిసిల పదవికాలం పూర్తి కావడంతో వీధుల్లో చెత్త చెదారం పేరుకుపోయి మురుగు కాలువలు, దుర్గంధం వెదజల్లుతున్నాయి. మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తున్నాయి. ఈ వర్షాకాలం సీజన్ లో దోమలు వృది చెంది మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదుడు వాపు పైలేరియా, టైఫాయిడ్, డయేరియా, వాంతులు విరేచనాలతో పాటు సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది.

**-అపరిశుభ్రత కారణం....**

సీజనల్ వ్యాధులు ప్రబలడానికి ఎక్కువగా అపరిశ్రత కలుషిత నీరే కారణంగా చెప్పొచ్చు. వ్యాధులను అరికట్టేందుకు పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పదంతో పాటు దోమల వ్యాప్తి నివారణకు క్లోరినేషన్, ఫాగింగ్ డ్రై డే వంటి కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంది. డివిజన్ పరిధిలోని పలు గ్రామాలలో అస్తవ్యస్త డ్రైనేజీలతో అపరిశుభ్రత వాతావరణంలో దోమలు వ్యాప్తి చెందిన సీజనల్ వ్యాధులతో పాటు జ్వర పీడుతుల సంఖ్య పెరిగే ప్రమాదం ఉంది. కాగా గత సంవత్సరం సమయంలోనే విష జ్వరాల భారిన పడిన ప్రజలు అల్లాడిన విషయం తెలిసిందే. అదేవిధంగా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, డయేరియా, లాంటి అంటు వ్యాధులు ప్రబలిన విషయం కూడా విదితమే. ఈ నేపథ్యంలో ప్రస్తుతం వానాకాలం పూర్తయ్యే వరకు సీజనల్ వ్యాధులు ముప్పు ఉన్న క్రమంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సి ఉంటుంది. కాలానికి ముందు సీజన్ వ్యాధులను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం తగ్గుతులంది. ఇది కేవలం ఇంచార్జి కార్యదర్శుల పర్యవేక్షణలోనే పారిశుద్ధ్య పనులు సాగుతున్నాయి.



# గొర్రెల యూనిట్లు రాని వారికి ఆర్థికసాయమందించాలి

*గూడూరు, జూలై 8, ప్రభాతవార్త*

గొర్రెల యూనిట్లు మంజూరు కోసం వాటాధనం చెల్లించి స్కీంల అమలు కొరకు ఎదురు చూస్తున్న యాదవులకు ప్రభుత్వం ఆర్థికసాయమందించాలని అఖిల భారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడు నూకల సురేందర్ విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో గొల్ల కురుమలకు గొర్రెల యూనిట్లు పంపిణీ స్కీం ఏర్పాటు చేసి నిర్వహించగా తొలిదశ పంపిణీని పూర్తి చేసారు. తిరిగి రెండవ సారి గొర్రెల యూనిట్ల కొరకు మరికొందరు యాదవ సోదరులు డిడిలు కట్టారని, ఈలోగా ప్రభుత్వం మారిన క్రమంలో గొర్రెల యూనిట్ల పంపిణీ ఇప్పటి వరకు జరగలేదని అన్నారు. రెండవ విడత గొర్రెల యూనిట్ల కొరకు గూడూరు మండలం నుండి 128 మంది ఒక్కొక్కరు రూ.43750ల చొప్పున వాటాధనం కింద డిడిలు కట్టారని తెలిపారు. అయితే రాష్ట్రంలోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వ గొర్రెల పంపిణీ స్కీంను కొనసాగించడం లేదని, కనీసం యాదవులు డిడిల రూపంలో ప్రభుత్వానికి కట్టిన మొత్తాన్ని కూడా ఇప్పటి వరకు తిరిగి ఇవ్వలేదని అన్నారు. డిడిలు కట్టి స్కీం అమలు కొరకు ఎదురు చూస్తున్న యాదవులకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున ఆర్థికసాయమందించి ప్రభుత్వం ఆదుకోవాలని సురేందర్ కోరారు.

# కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి

*గూడూరు, జూలై 8, ప్రభాతవవార్త*



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలను కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈమేరకు మండలంలోని గుండెంగ గ్రామంలో గల వైఎస్సార్ విగ్రహం వద్ద చేపట్టిన కార్యక్రమంలో విగ్రహానికి పూలమాలలు వేసిన కాంగ్రెస్‌నాయకులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలకు వైఎస్సార్ అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలుతో పాటు వీరస్వామి, ముత్యం లక్ష్మీనారాయణ, సయ్యద్ హుసేన్, రమేష్, శంకర్, శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# ఎంజెపి డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు

*గూడూరు, జూలై 8, ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లాలోని మహాత్మ జ్యోతిబాపూలే డిగ్రీ కళాశాలలో ఈ విద్యా సంవత్సరానికి గాను డిగ్రీలో ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని ఎంజెపి మర్రిమిట్ట (గుమ్మడూరు) ప్రిన్సిపాల్ రాధిక తెలిపారు. ఈనెల 9 నుండి దరఖాస్తుల సేకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని, డిగ్రీ కళాశాలలో చేరగోరు విద్యార్థులు తమ దరఖాస్తులను నేరుగా సమర్పించి అడ్మిషన్లు పొందవచ్చని తెలిపారు. వివరాల కోసం 9154102632 మొబైల్ నంబర్ ద్వారా సంప్రదించవచ్చని ప్రిన్సిపాల్ కోరారు.

## మార్కెట్ కమిటి భూమి కబ్జాపై ఫిర్యాదు

కాటారం, జూలై 8, (ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండలంలోని కాటారం శివారులో ప్రభుత్వం 12.092. భూమిని (సర్వేనం. 293,294,281)లతో కొనుగోలు చేసి కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటి నిర్మాణము చేపట్టడం జరిగిందని, ఇట్టి భూమిలో నుండి సుమారు 2.00 ఎకరాలకు పైగా చుట్టు పక్కల గల వ్యక్తులు అక్రమంగా ఆక్రమించుకోవడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు సోమవారం ప్రజావాణిలో మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య ఫిర్యాదు చేశారు. కావునా ఇట్టి భూమిని సర్వే చేయించి, అక్రమార్కుల నుండి కాపాడి, తిరిగి మార్కెట్ కమిటికి అప్పగించి బాధ్యులైన అక్రమణ దారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవలసిందిగా వినతి ద్వారా విజ్ఞప్తి చేశారు.

## మండల ప్రత్యేక అధికారిగా శ్యాముల్

రేగొండ, జూలై 8, (ప్రభాతవార్త



మండల ప్రత్యేక అధికారిగా శామ్యూల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పదవి కాలం ముగియడంతో జిల్లా ప్లానింగ్ అధికారిగా పనిచేస్తున్న శ్యాములను మండల ప్రత్యేక అధికారిగా నియమించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం మండల ప్రత్యేక అధికారి శ్యాముల్ ఎంపీడీవో వెంకటేశ్వర్లుతో కలిసి సమావేశం నిర్వహించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు గూర్చి ఆరా తీశారు. అధిక వర్షాల కారణంగా తలెత్తే సమస్యల గురించి గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు ప్రజా పాలన దరఖాస్తుల సమస్యలు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది పనితీరుపై ఆర తీశారు. అధికారులంతా కలిసికట్టుతో పనిచేసి ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని విరించారు. ఎంపీఓ రాంప్రసాద్ రావు, సీనియర్ అసిస్టెంట్ సతీష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మానసకు 73000 ఆర్థికసాయం

కురవి,జూలై8.2,(ప్రభాతవార్త



ఇటీవల తల్లిని కోల్పోయి అనాధగా మారిన మానసకు కురవి మేజర్ గ్రామపంచాయతీకి చెందిన గంగరబోయిన రఘు రూ.73వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానస విషయం తెలుసుకొని సామాజిక మాద్యమాల ద్వారా, ఇన్స్టాగ్రామ్ ద్వారా సేకరించిన రూ.73వేలను ఎపిజివిబిలో మానస పేరిట ఫిక్స్డ్ డిపాజిట్ చేసి సోమవారం బాండ్‌ను ఆమెకు అందజేశారు. దుద్దెల వినోద్, ప్రశాంత్, సంగెం భరత్, శ్రీను, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై,బెల్టు,బ్యాగ్‌ల పంపిణీ

మహబూబాబాద్ రూరల్,జూలై8,(ప్రభాతవార్త

మండలంలోని అనంతారం ఎంపిపిఎస్ పాఠశాలలో రామచంద్రారెడ్డి తన తల్లి సత్యమ్మ జ్ఞాపకార్థం శరత్‌రెడ్డిరెడ్డి, శ్రావణ్‌రెడ్డి, సరళరెడ్డిలతో కలిసి విద్యార్థులకు టై,బెల్టు,బ్యాగులను పంపిణీ చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్.ఎం వెంకటేశ్వర్లు, తల్లాడ శ్రీనివాసరావు, చిత్తారి కవిత, కోడి నాగలక్ష్మిశ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం ప్రసాద్‌రావు, సర్దార్, రాజేందర్, సిఆర్‌పి అరుణ, గ్రామస్తులు వీరునాయక్, శేషారెడ్డి, రాజయ్య, ఉపేందర్, నిజాం తదితరులు పాల్గొన్నారు.



## కొండంపల్లి గ్రామస్తుల సమస్యలను పరిష్కరిస్తాం

-భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

-గ్రామంలో ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్న కలెక్టర్

-ఓపెన్ కాస్ట్ కాలుష్యంతో అనారోగ్యం పాలవుతున్నామని తెలిపిన గ్రామస్తులు

-త్వరలో గ్రామస్తులకు పునరావాసం కల్పించి, న్యాయమైన ప్యాకేజీ అందిస్తామన్న కలెక్టర్

-అధికారులతో కలిసి కొండంపల్లిలో కలెక్టర్ పర్యటన

గణపురం, జూలై 8, (ప్రభాతవార్త



గణపురం మండలంలోని సింగరేణి ఓసి త్రీ భూ నిర్వాసిత కొండంపల్లి గ్రామాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామాన్ని పర్యటించిన కలెక్టర్‌కు..గ్రామస్తులు ఓపెన్ కాస్ట్-3 ద్వారా దుమ్ముధూళి, బొగ్గ మండడం వల్లవచ్చే కాలుష్యంతో వ్యాధులు బారిన పడుతున్నామని కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ...ఓపెన్ కాస్ట్-3 విస్తరణలో భూములు, ఇండ్లు కోల్పోతున్న భూ నిర్వాసిత కొండపల్లి గ్రామస్తులకు న్యాయం చేస్తామని అన్నారు. గ్రామస్తులకు పునరావాసం కల్పిస్తామని న్యాయమైన ప్యాకేజీ అందించి గ్రామాన్ని, తరలిస్తామన్నారు. పునరావాసం కొరకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పనులను త్వరగా పూర్తి చేస్తామని, గ్రామస్తులకు ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మంగిలాల్, ఇంచార్జ్ తహసిల్దార్ భాస్కర్, ఎంపీడీవో భాస్కర్, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ నేత వైఎస్ఆర్

-మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ

పరకాల, జూలై 8, (ప్రభాతవార్త



దేశం గర్వించదగ్గ మహానేత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని మున్సిపల్ చైర్మన్ సోద అనిత రామకృష్ణ అన్నారు. సోమవారం వైయస్ఆర్ 75వ జయంతిని పురస్కరించుకొని పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీవ్ర కరువు కాటకాలతో అల్లాడుతున్న సమయంలో రాష్ట్రమంతా పాదయాత్ర నిర్వహించి, ప్రజలకు భరోసా కల్పించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డికే దక్కుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా పేద ప్రజల సంక్షేమం కొరకు పనిచేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిలో నిలిచిపోయిన నేత వైయస్ఆర్ అని పేర్కొన్నారు. ఫీజురియంబర్స్‌మెంట్ ఆరోగ్యశ్రీ108, ఉచిత గృహాలు వంటి సంచలనాత్మకమైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి అన్ని సమాజిక వర్గాలకు న్యాయం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ, పసుల లావణ్య రమేష్, బండి రాణి సదానందం, నల్లెళ్ల జ్యోతి అనిల్, బ్లాక్ కాంగ్రెస్ వీర్ల చిన్ని సీనియర్ నాయకులు రంజాన్ అలీ, మేరుగు శ్రీశైలం, జాఫర్ రిజ్వీ, ఉపాధ్యక్షులు ఒంటేరు శ్రవణ్, ప్రధాన కార్యదర్శి చందుపట్ల రాజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చ సుమన్, మహిళా నాయకులు లక్కం వసంత, దామ రజిని, మీడియా ఇంచార్జి దార్న వేణు, అలీ, రజినీకాంత్, శ్రీనివాస్, రమేషన, పాషా, అష్రఫ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాటారం వార్త

కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## సింగరేణి ఓసి-3 కాంట్రాక్ట్ కార్మికులకు ఆరోగ్య పరీక్ష శిబిరం

గణపురం, జూలై 8, (ప్రభాతవార్త



మండలంలోని సింగరేణి ఓసిత్రీ కాంట్రాక్ కార్మికులకు ఆరోగ్య పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు సింగరేణి అధికారులు తెలిపారు. సోమవారం సింగరేణి ఏరియా ఆసుపత్రిలో ఆరోగ్యపరీక్ష శిబిరాన్ని అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ...సింగరేణి డైరెక్టర్ పిఎడబ్ల్యు ఆదేశాలు ప్రకారం సింగరేణి గనులలో ఉన్నప్పటికి సింగరేణి ఏరియా ఆసుపత్రిలో ఉచితంగా ఆరోగ్య పరీక్షలను చేస్తున్నారని వీటిని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఏరియా హాస్పిటల్ యాజమాన్యం సహకారంతో ప్రతి ఉద్యోగి ఆరోగ్య స్థితిని తెలుసుకొని, పర్యవేక్షించడానికి ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టె అధికారి బిక్షమయ్య, మేనేజర్ భానుప్రసాద్, శ్రీనివాస్, సంక్షేమ అధికారి సాయికృష్ణ, డాక్టర్ హరి ప్రసాద్, ఓసి త్రీ ఎస్విఈసి నిర్వాహకులు వెంకటేశ్వర్లు, ఏరియా హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

రేగొండ, జూలై 8, (ప్రభాతవార్త



అనారోగ్యంతో మృతి చెందిన మృతుని కుటుంబానికి ఓ రైతు ఆర్థిక సాయం అందజేశారు. గోరికొత్తపల్లి మండలం చెంచుపల్లికి చెందిన ఇండ్ల సారయ్య ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబానికి రేగొండ మండల కేంద్రానికి చెందిన జిట్టే మోహన్ రెడ్డి శ్యామల దంపతులు, సప్పిడి అంజిరెడ్డి మంగ దంపతులు కలిసి చెరో రూ. 2000 చొప్పున 4000 రూపాయలను మృతుని కుటుంబానికి అందజేశారు. నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు. వారి వెంట చెంచుపల్లి గ్రామస్తులు ఉన్నారు.

## విద్యుత్ తీగలు తెగిపడి పాడిగేదెలు మృత్యువాత

మహాదేవపూర్(కాటారం), జూలై 8, (ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని బెగులూరు గ్రామంలో విద్యుత్ తీగలు తెగిపడి ఏడు పాడిగేదెలు మృత్యువాత పడ్డ సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన జక్కం భూమయ్య, గాయ శ్రీను, ఏలూకుచి మహేష్, కారు మల్లయ్య, చల్ల రాజిరెడ్డిలతో పాటు మరో ఇద్దరికి చెందిన పాడిగేదెలు మృత్యువాత పడినట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం అందించాలని బాధితులు కోరుతున్నారు.

# వినతులను పరిష్కరించే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలి

**-హన్మకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*



ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందించిన వినతులను పరిష్కరించే విధంగా వెంటనే చర్యలను చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య జిల్లా అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రాలను జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిని వినతులను పరిష్కరించిన కలెక్టర్ ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత శాఖలల అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సమస్యల పరిష్కారం కోసం 119 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధికగుప్తా, వెంకట్‌రెడ్డి, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# యం.జె.పి. గురుకులాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించండి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్**

*హనుమకొండ ఎడ్యుకేషన్, జూలై 8, ప్రభాతవార్త :*



హనుమకొండ జిల్లాలో ఉన్నటువంటి ఎం.జె.పి గురుకులాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య కు హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ హన్మకొండ జిల్లాలో ఉన్నటువంటి మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాల్లో కనీస వసతులు లేక అధ్వానమైన పరిస్థితిలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా వరకు ఎంజెపి గురుకులాలు అద్దె భవనాల్లో ఉంటూ వందలాదిమంది విద్యార్థులకు అరకోర వసతులతో ఒకటి రెండు బాత్ రూమ్‌లతో తీవ్రమైన ఇబ్బందులు విద్యార్థులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎంజెపిలో ఉన్నటువంటి సమస్యలను వివరించడానికి ఆర్.సి.ఓ. గారిని కలుద్దామని ప్రయత్నించినప్పటికి అందుబాటులో ఉండడం లేదన్నారు. ఎంజెపి గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బిరెడ్డి జశ్వంత్ మామునూరు గణేష్ సాయి వంశీ, చింత రాకేష్ రెడ్డి, గణేష్ తదిరతలు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా టిజిఎస్ ఆర్టీసిలో 41మంది డిపో మేనేజర్లను బదిలికి ఆదేశాలు

*ప్రభాతవార్త- బాలసముద్రం*

టిజిఎస్ఆర్‌టిసిలో రాష్ట్ర వ్యాప్తంగా 41 డిపో మేనేజర్లను బదిలీ చేస్తూ సంస్థ వైస్ చైర్మన్ అండ్ మేఎజింగ్ డైరెక్టర్ వి.సజ్జనార్ ఆదేశాలు జారీ చేశారు. బదిలీల్లో భాగంగా వరంగల్-2 డిపోలో పనిచేస్తున్న జి.సురేష్‌ను కరీంనగర్ బస్ స్టేషన్ ఏటీఎంగా ట్రాన్స్ఫర్ చేశారు. జనగామా డిపోలో పనిచేస్తున్న వి.జ్యోత్నను వరంగల్ 2 డిపోకు బదిలీ చేశారు. అలాగే ఆర్ఎం. సంగారెడ్డి డిపో నుడి ఎస్.స్వాతి అసిస్టెంట్ మేనేజర్ నుండి డిపో మేనేజర్‌గా పదోన్నతి పొంది జనగామకు ఎండిగా బదిలీ అయ్యారు. మణుగూరు డిపో మేనేజర్‌గా పనిచేస్తున్న టి.స్వామిని హన్మకొండ వరంగల్ బస్‌స్టేషన్లో ఎటిఎంగా బదిలీ చేశారు.

# ఆరుగురు పేకాట రాయుళ్ల అరెస్టు

*పర్వతగిరి, జూలై 8, ప్రభాతవార్త*

పేకాట ఆట ఆడుతూ ఆరుగురు వ్యక్తులు పోలీసులకు పట్టుబడిన సంఘటన మండలంలోని అన్నారం గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గ్రామంలోని గుండ నాగేందర్ అనే వ్యక్తి ఇంటి దగ్గర రాపోలు యాకయ్య, ఎస్‌కే. రియాజ్, డికొండ కుమార్, కొండ వెంకన్న, ఎండి.అమ్జాద్‌పాషలు పట్టుబడగా ఈ ఆటలో గుండ నాగేందర్ అనే వ్యక్తి పారిపోయినట్లు వీరి వద్ద నుంచి 12020 నగదు, మూడు సెల్‌ఫోన్లు సీజ్ చేసినట్లు పర్వతగిరి ఎస్ఐ జీ.వెంకన్న తెలిపారు.

# ఘనంగా వైయస్ జయంతి వేడుకలు

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*



వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా.వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి కార్యక్రమం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి రెండుసార్లు బాధ్యతలు స్వీకరించి తన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో ఇప్పటికీ చెరగని ముద్ర వేసుకున్నారని, పేదవాడి గుండెచప్పుడు బాగా తెలిసిన వ్యక్తి, తెలుగు వారికి బ్రాండ్ అంబాసిడర్‌గా తెలుగు జాతి ఉన్నంత కాలం చరిత్రలో రాజశేఖర్‌రెడ్డి నిలిచిపోతారన్నారు. సుధీర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకొని ఆ కష్టాలనే సంక్షేమ పథకాలుగా రూపుదిద్ది ఎంతోమంది అభిమానాన్ని సంపాదించుకున్న మహానేత దేశంలో సంక్షేమ విప్లవం తీసుకువచ్చిన వ్యక్తి వైయస్ఆర్ పథకాల విషయానికి వస్తే ఆరోగ్యశ్రీ నుంచి 108 వరకు ఫీజ్ రియంబర్స్‌మెంట్ నుంచి, రైతు రుణమాఫీ డ్వాక్రా రుణాలు మార్ఘు సున్నా వడ్డీకి రుణాలు రైతులకు ఉచిత కరెంట్ జలయజ్ఞం, రూ.2 కే కిలో బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, వరకు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మనసులను దోచుకున్న నేత వైఎస్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ తోట వెంకటేశ్వర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు బంక సరళయాదవ్, డాక్టర్ రామకృష్ణ, రేపల్లి రంగనాథ్, మహమ్మద్ ఖుర్షీద్, నాయకులు తౌటం రవీందర్, బంక సంపత్‌యాదవ్, నాయిని లక్ష్మారెడ్డి, మహమ్మద్ అంకూష్, రేపల్లె రంగనాథ్, వంశీ, సయ్యద్, అజ్జర్‌అలీ, బొంత సారంగం, సేవాదళ్ యాదగిరి, సుగుణ, రాయరపు సాంబయ్య, డివిజన్ అధ్యక్షులు మహ్మద్ జఫర్ ఎస్.కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు రెండు లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

అంగన్వాడి టీచర్లకు రెండు లక్షలు హెల్పర్స్‌కు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాలసముద్రంలోని ఏకశీల పార్కు వద్ద మూడవ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులను నష్టపరిచే జీవో నెంబర్ 10ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టీచర్లకు రెండు లక్షలు హెల్పర్స్‌కు లక్ష రూపాయలు ఇస్తూ కొత్త జీవోను విడుదల చేయాలని రాగుల రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం హనుమకొండకు వచ్చిన సందర్భంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కని కలిస్తే ఫైలు ప్రాసెస్‌లో ఉందని చెప్పారని ఈ విధంగా చెప్పడం గత రెండు నెలల నుండి ఇదే మాట చెబుతున్నారని ఇది సరైదని కాదని తక్షణమే కొత్త జీవోను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు, పీ.మీనా, పీ.రజిత, జే.మమత, ఆర్ సరోజన, ఎం.మణెమ్మ, పి.సుగుణ, విజయమ్మ, జి.రాజమ్మ, టి.కాంతమ్మ, కౌసల్య, పూలమ్మలతో పాటు అంగన్వాడీలు పాల్గొన్నారు.




# డయేరియా ప్రభలకుండా చర్యలు తీసుకోవాలి

**-స్టాఫ్ డయేరియా క్యాంపెయిన్ పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్**

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

వర్షాకాలంలో డయేరియా ప్రభలకుండా స్టాఫ్ డయేరియా క్యాంపెయిన్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా సంబంధిత అధికారుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. సోమవారం కాన్ఫరెన్స్ హాల్‌లో అడిషనల్ కలెక్టర్లు వెంకట్‌రెడ్డి, రాధికాగుప్తా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు, సీపీవో సత్యనారాయణరెడ్డి, ఇతర జిల్లా అధికారులతో కలిసి డయేరియా అవగాహన కార్యక్రమాల వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో డయేరియా నియంత్రణపై అవగామన కార్యక్రమాలు ఆగస్టు 31 వరకు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లా వైద్య, ఆరోగ్య, విద్యా, సంక్షేమ, గ్రామీణ అభివృద్ధి, పురపాలక సంఘాలు, నీటిపారుదల శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అడీషనల్ కలెక్టర్లు వెంకట్‌రెడ్డి, రాధికుగుప్తా, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు, సీపీవో సత్యనారాయణరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి మధురిమ, పరకాల ఆర్డీవో నారాయణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.ఇఫ్తాకర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచడమే సైబర్ వారియర్ల ప్రధాన కర్తవ్యం

**-వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా**

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

సైబర్ నేరగాళ్ల చేతుల్లో ప్రజలు మోసపోకుండా వారిలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించడమే సైబర్ వారియర్ల ప్రధాన కర్తవ్యమని వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝా తెలిపారు. వరంగల్ పోలీస్ కమీషనరేట్ సైబర్ క్రైమ్ విభాగం ఆధ్వర్యంలో కమీషనరేట్‌కు చెందిన సైబర్‌వారియర్లతో వరంగల్ పోలీస్ కమీషనర్ సోమవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సైబర్ క్రైమ్స్ విభాగం అధికారులు, వివిధ పోలీస్ స్టేషన్లకు చెందిన సైబర్ వారియర్లు పాల్గొని ఈ సమావేశంలో ముందుగా పోలీస్ కమీషనర్ స్టేషన్ల వారిగా నమోదయిన సైబర్ నేరాలపై ఆరా తీయడంతో పాటు సైబర్ నేరాల నియంత్రణకై సైబర్ వారియర్లు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, సైబర్ క్రైమ్ విభాగం ఏసీపీ విజయ్ కుమార్, వర్టికల్స్ ఇంచార్జి ఏసీపీ జనార్ధన్‌రెడ్డి, సైబర్ క్రైమ్స్ ఇన్‌స్పెక్టర్ రవి, ఎస్ఐలు చరణ్, శివతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అరుణాచలగిరి ప్రదక్షిణకు వరంగల్-I డిపో నుండి ప్రత్యేక సూపర్‌లగ్జరీ బస్సు

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



తమిళనాడులోని అరుణాచలగిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులకు వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను శుభవార్త తెలియజేశారు. గురుపౌర్ణమి సందర్భంగా జులై 21న అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షిణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును టీజీఎస్ఆర్టీసీ వరంగల్-1 డిపో నుండి ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. సర్వీసు నెంబర్ 92222 గల సూపర్ లజ్జగరీ బస్సు జులై 19న మధ్యాహ్నము 3గంటలకు హన్మకొండ బస్టాండు నుండి బయలుదేరి జులై 20వ తేదిన ఉదయం 6 ఆరు గంటలకు ఆంధ్రప్రదేశ్ కాణిపాకంలో విఘ్నేష్వరుని దర్శనము, మధ్యాహ్నం 1గంటలకు వెల్లూరులోని శ్రీమహాలక్ష్మి అమ్మవారి దర్శనం, అనంతరం సాయంత్రం 7గంటలకు అరుణాచలం చేరుకుటుంది. అరుణాచలేశ్వరస్వామి వారి గిరి ప్రదిక్షణ పూర్తయిన తరువాత జులై 21వ తేది మధ్యాహ్నం అరుణాచలం నుండి బయలుదేరి 22 ఉదయం జోగులాంబ అమ్మవారి శక్తిపీఠం సన్నిధికి వెళ్తుంది. అక్కడ దర్శనంఅనంతరం హన్మకొండకు చేరుకుంటుందని ఈ ప్యాకేజికి పెద్దలకు 4500, పిల్లలకు 2500గా సంస్థ నిర్ణయించింది. అన్ని సెస్ ఛార్జీలు, టోలు ట్యాక్సీలు, బోర్డర్ ట్యాక్స్ కలుపుకొని టూర్ ప్యాకేజీ అందిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

# మారేడుగొండ చెరువు కట్టను వెంటనే మరమ్మతు చేయాలి

**రెండు పంటలు నష్టపోయిన రైతాంగం**

**ఎకరాన రూ.30 వేల నష్ట పరిహారం చెల్లించాలి**

**భారతీయ రాష్ట్ర సమితి ములుగు నియోజకవర్గ**

**నాయకులు భూక్య జంపన్న నాయక్**



**వెంకటాపూర్, జూలై 8, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట శివారులోని మారేడు గొండ (బూర్గుపేట) చెరువు కట్టను వెంటనే మరమ్మతు చేయాలని బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మారేడు గొండ చెరువును ఆయనతో పాటు స్థానిక బిఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భూక్య జంపన్న నాయక్ మాట్లాడుతూ గత సంవత్సరం వర్షాకాలంలో కురిసిన అతిభారీ వర్షాలకు చెరువు కట్ట తెగి వందలాది ఎకరాల పంట భూములు కోతకు గురయ్యాయని, ఇసుక మేటలు వేసి భూముల హద్దులు కనిపించకుండా పోయాయని ఆయన తెలిపారు. చెరువు కింద సుమారు 600 ఎకరాల పంట భూములు సాగవుతుండేవని, అందరు చిన్న సన్నకారు రైతులేనని ఆయన తెలిపారు. పది గ్రామాలకు చెందిన నిరుపేద రైతులు ఇప్పటికే రెండు పంటలు నష్టపోయారని, వారందరకీ ఎకరాన 30 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే ఈ ప్రాంత రైతులు ములుగు ఎమ్మెల్యే మంత్రి సీతక్కను కట్ట మరమ్మతు గురించి కోరారని, ఆమె స్పందించి కట్ట మరమ్మతులు చేపట్టాలని భూక్య జంపన్న నాయక్ తెలిపారు. రైతుల ప్రభుత్వంగా చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే బూర్గుపేట చెరువు మరమ్మతుకు నిధులు మంజూరు చేసి మరమ్మతులు చేపట్టి రైతులను ఆదుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవిపేట మాజీ ఉపసర్పంచ్ అజ్మీర హరీష్, రిటైర్డ్ ఆర్మీ వీరబోయిన రాజేందర్, సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు రాహుల్ నాయక్, నాయకులు కోడెపాక మహేందర్, నేరేళ్ల శ్రీకాంత్, పాడియా చంటి అలియాస్ రాజేందర్, అనంత బాలు, కుమార్, రమేష్, పవన్, జరుపుల కిషోర్, మహేష్, ఆ ప్రాంత రైతులు పాల్గొన్నారు.

# కొత్త చట్టాలను నిరసిస్తూ న్యాయవాదుల నిరసన




నూతన చట్టాలను రద్దు చేయాలి

బార్ అసోసియేషన్ అధ్యక్షులు వినయ్ కుమార్

**ములుగు, జూలై 8, ప్రభాతవార్త :** ములుగు బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మసరగాని వినయ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ముందు కొత్త చట్టాలకు వ్యతిరేకంగా న్యాయవాదులు సోమవారం నిరసన వ్యక్తం చేయడం జరిగింది. సామాన్య ప్రజానీకానికి మరియు కక్షిదారులకు, అనధికారికంగా న్యాయవాదులకు, జ్యూడిషియల్ కి సంబంధించిన వర్గాలకు ఎంతో క్లిష్టంగా ఉన్న నూతన చట్టాలు 1. భారతీయ న్యాయ సంహిత 2. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 3. భారతీయ సాక్ష అదినియం ఈ చట్టాలను సవరించాలని మెజారిటీ వర్గం దీనిపైన తీవ్రమైన అభ్యంతరాలను వ్యతిరేకిస్తున్న సందర్భంగా కొత్త న్యాయ చట్టాలను సవరించాలని, మెజారిటీ వర్గం దీనిపైన తీవ్రమైన అభ్యంతరాలను వ్యతిరేకిస్తున్న సందర్భంగా కొత్త న్యాయ చట్టాలను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టి సోమవారం కోర్ట్ సెషన్ రద్దు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వినయ్ కుమార్, జెనరల్ సెక్రటరీ కె. సునీల్ కుమార్, సీనియర్ న్యాయవాదులు వై. నర్సిరెడ్డి, ఎం. వెంకటేశ్వర్లు, బి. స్వామిదాసు, డి. రాంసింగ్, బి. ప్రతాప్, ఓ. రాజేందర్, ఎం. విజయ్ కుమార్, ఎం. అశోక్, ఎండీ. మనసూర్ అలీ, బి. నవత, పి. అర్చన, జి. రజిత తదితరులు పాల్గొన్నారు.

# గురుకులం ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్







**ములుగు, జూలై 8, ప్రభాతవార్త :** ములుగు జిల్లా మల్లంపల్లిలో నడుస్తున్న బాయ్స్ సోషల్ వెల్ఫేర్ గురుకులం ప్రిన్సిపాల్ పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్ అధికారులను డిమాండ్ చేశారు. సోషల్ వెల్ఫేర్ గురుకులంలో విద్యార్థులు సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారనే సమాచారంతో ఆయన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో కనీస వసతులు లేవని, స్వీపర్లు లేకపోవడంతో పాఠశాలలో క్లాస్ రూమ్స్‌ను విద్యార్థులే ఊడ్చుకోవడం జరుగుతుందని తెలిపారు. సోషల్ వెల్ఫేర్ గురుకులంలో వసతులు లేవని, వాటర్ కూడా సరిగా రావడం లేదని, ఇదేమని ప్రిన్సిపాల్ ను అడిగితే పట్టించుకోవడం లేదని ఆయన పేర్కొన్నారు. గురుకులంలో పారిశుద్ధ్య చర్యలు తీసుకోవడం లేదని, తరగతి గదిలో పాఠశాల పరిసరాలలో చెత్త పేరుకుపోయిందని కుమ్మరి సాగర్ తెలిపారు. గురుకులంలో చదువుకునే విద్యార్థులు సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని, సౌకర్యాలు కల్పించడంలో ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన వెంట జిల్లా నాయకులు దిలీప్, వేణు, రాజ్ కుమార్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై శ్రీనివాస్ కుటుంబానికి న్యాయం చేయాలి

**ఇనుగుర్తి,జూలై 8, ప్రభాతవార్త** ఇటీవల ఆత్మహత్యకు పాల్పడి మృతిచెందిన అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని పెద్దభస్టాండ్ ఆవరణలో సమగ్ర బహుజన దళితసంఘాల ఆధ్వర్యంలో మృతుడు ఎస్సై చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళర్పించి మౌనం పాటించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న,గౌడ సంఘం నాయకులు గండు నాగన్నలు మాట్లాడుతూ....ఎస్సైని నానా ఇబ్బందులు పెట్టి ఆత్మహత్యకు కారణమైన సిఐ జితేందర్‌రెడ్డితోపాటు కారకులైన పోలీసులను గుర్తించి చట్టరీత్య చర్యలు తీసుకుని ఆయన ఆత్మకు శాంతిని చేకూర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గోపన్‌దాస్ కృష్ణ,నాగెల్లి వెంకన్న, యాకయ్య, శ్రీనివాస్, మనోజ్, సురేష్, అమీర్, జంపయ్య, వెంకన్న, ప్రవీణ్, జన్నయ్య, పాష,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

# గ్రూప్ I మెయిన్స్‌కు ఎంపికైన పల్లవి



**వెంకటాపూర్, జూలై 8, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాపయ్య పల్లె గ్రామానికి చెందిన గాజుల పల్లవి గ్రూపు 1 మెయిన్స్‌కు ఎంపికయ్యారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ ఫలితాలను టిజిపి ఎస్సి ఆదివారం విడుదల చేసింది. ఇందులో ప్రతిభ కనబరిచి మెయిన్స్ ఎంపికైన గాజుల పల్లవిని గ్రామస్థులు అభినందించారు.

# గిరిజనుల వినతులు సత్వరమే పరిష్కరించాలి: ఏపీవో

**ఏటూర్‌నాగారం, జూలై 08, ప్రభాతవార్త:**



గిరిజనుల వినతులు సత్వరమే పరిష్కరించాలని ఏపీవో వసంతరావు అన్నారు. స్థానిక ఐటిడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో పలువురు గిరిజనులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతపత్రాలు అందజేశారు. మండలంలోని చల్పాక గ్రామానికి చెందిన యానక సమ్మక్క అటవీ హక్కుల చట్టం మరియు రైతు బంధు ఇప్పించాలని, మండలంలోని బూటారం గ్రామానికి చెందని యాలం నీలమ్మ టిటిడబ్ల్యూఆర్‌జేసీ కళాశాల నందు తెలుగు టిఆర్‌టి పోస్టు ఇప్పించాలని, వెంకటాపురం మండలం పాలెం గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి ఏఎన్ఎం పోస్టు ఇప్పించాలని, వాజేడు మండలం, బొల్లారం గ్రామానికి చెందిన కుర్సం కన్నమ్మ వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం ఇప్పించాలని, అలాగే వాజేడు మండలం చెరుకూరు గ్రామానికి చెందిన పీర్ల వ్యవసాయానికి బోర్‌వెల్ మంజూరు చేయించి విద్యుత్ సౌకర్యం కల్పించాలని, వాజేడు మండలం, పేరూరు గ్రామానికి చెందిన కుర్సం ప్రసాద్ వ్యవసాయ భూమికి పట్టాదారు పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ వినతిపత్రాలు అందజేయడం జరిగింది . అనంతరం ఏపీవో వసంత రావు మాట్లాడుతూ గిరిజన దర్బార్‌లో గిరిజనుల నుండి స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలంటూ ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిడి టిడబ్ల్యూ పోచం,ఏవో టీవీఆర్ దామోదరస్వామి, ఇఇ వీరభద్రం వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# బురహన్‌పల్లి మాజీ సర్పంచ్ దారుణ హత్య

– భూతగాదాలే కారణమా

**రాయపర్తి, జూలై 8 ప్రభాతవార్త :** బురహంపల్లి మాజీసర్పంచ్ సూదుల దేవేందర్ తన ఇంట్లో దారుణ హత్యకు గురైన సంఘటన సోమవారం నెలకొంది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు దేవేందర్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. అతని భార్య అమెరికాకు కుమార్తె వద్దకు వెళ్లగా ఇంట్లో ఒంటరిగా ఉంటున్న దేవేందర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దారుణంగా హత్యచేశారు. ఇది తెలిసిన గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. ఈసంఘటన తెలిసిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వార్డు సమస్యలను తెలుసుకున్న కౌన్సిలర్ గంప సునీత

నర్సంపేట, జులై 8, ప్రభాతవార్త



పట్టణంలోని 11వ వార్డు సమస్యలను వార్డు కౌన్సిలర్ గంప సునీత సోమవారం స్వయంగా వార్డులోని పలు రోడ్లకు కలియ తిరిగి వార్డు సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ గుంటి రజినికి, మున్సిపల్ కమీషనర్‌కు వార్డులోని సమస్యలను తెలియజేశారు. రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ చెత్త పేరుకుపోయి దోమలు విజృంభిస్తున్నాయని, దీంతో ప్రజలు సీజనల్ వ్యాధుల భారిన పడుతున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వరంగల్ జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ గంప రాజేశ్వర్‌గౌడ్, సంగెపు శ్రీధర్, సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గుర్తింపు కార్డులు నోట్‌బుక్స్ పంపిణి

నర్సంపేట, జులై 8, ప్రభాతవార్త



మండలంలోని కమ్మపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం ఉచితంగా గుర్తింపు కార్డులు, నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. పంపిణీ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దూపటి సరిత పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో పాటు ఉపాధ్యాయులు స్వంతంగా నోట్ బుక్స్ గుర్తింపు కార్డులు అందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే బోధన ఉంటుందన్నారు. గ్రామస్తులు, సద్వినియోగం చేసుకొని పిల్లల భవిష్యత్తుకు పునాది వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సర్దార్, సీఆర్పి దూపటి చంద్రమౌళి, ఉపాధ్యాయులు జె.వసంతరాణి, కె.కవితలు పాల్గొన్నారు.

## ఎస్సై ఉదారత

### సంత ఖర్చులతో ప్రమాధకర గుంతల పూడ్చివేత

నర్సింహులపేట, జులై 8, ప్రభాతవార్త



మండలంలోని గోల్‌బొడ్కా తండా తండా శివారు ధన్‌సింగ్ తండాకు వెళ్ళుదారిలో ఉన్న ప్రమాధకర గుంతలను స్థానిక ఎస్సై గుండ్రాతి సతీష్ తన స్వంత ఖర్చులతో ప్రత్యేక చొరువతో సోమవారం 15ట్రాక్టర్ల మట్టిని పోయించి పూడ్చివేయడంతో పరిసర ప్రాంత ప్రజలు ఎస్సై చూపిన చొరువ పట్ల హర్షం వ్యక్తం చేస్తు అభినందిస్తున్నారు.

## మెనుప్రకారం విద్యర్థులకు పోషకాలు అందించాలి

నర్సింహులపేట,జులై 8, ప్రభాతవార్త

ప్రతిరోజులు మెనూ ప్రకారం విద్యార్థులకు పోషకాలు అందించాలని తహశీల్దార్ నాగరాజు అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌ను సందర్శించి హాస్టల్‌లోని తాగునీరు.మరుగుదొడ్ల సౌకర్యాలను, విద్యార్థుల హాజరును పరిశీలించడంతోపాటు విద్యార్థులకు వార్డెన్ అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యాలాద్రి,ఆర్ఐ సైదులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ 75వ జయంతి వేడుకలు

పర్వతగిరి, జులై 8, ప్రభాతవార్త



పర్వతగిరి మండల కేంద్రంలో దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తన సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో ఇప్పటికీ చెరగని ముద్ర వేసుకున్నారని సుదర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకొని ఆ కష్టాలనే సంక్షేమ పథకాలుగా రూపుదిద్ది ఎంతో మంది అభిమానాన్ని సంపాదించుకున్నారన్నారు. ఆరోగ్యశ్రీ 108, ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, మహిళలకు పావులా వడ్డీ రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు ఎనోన సంక్షమ పతకాలు తీసుకువచ్చి బడుగు బలహీన వర్గాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత వైయస్సార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, పర్వతగిరి ఎంపిటిసి బొట్ల మహేంద్ర, జిల్లా కోఆప్షన్ నెంబర్ సర్వర్, కాంగ్రెస్ పార్టీ పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కూసం రామచందర్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు మాసాని సువర్ణ, సుల్తానా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొడుగు బిక్షపతి, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరుకుడు రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వెంకన్న, బొట్ల కనకరాజు, ఒగుగంటి శ్రీనివాస్, పోకల శంకర్, సాంబయ్య, వీరస్వామి, రమేష్, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## 12న కలెక్టర్ ముట్టడిని విజయవంతం చేయండి

ప్రభాతవార్త-బాలసముద్రం:

ఈ నెల 12న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఛలో కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా వారు రాంనగర్‌లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 7500 కోట్ల దాక స్కాలర్‌షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ పెండింగ్లో ఉన్నాయన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుకుంటున్న విద్యార్థులకు సరైన మౌళిక సదుపాయాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతేకాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎమ్‌హెచ్ హాస్టల్స్‌కు అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాలకు సొంత భవనాలు లేవన్నారు. విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఎక్కువగా ఇంచార్జి ఎంఈవోలే ఉన్నారన్నారు. ప్రతి మండలానికి రెగ్యులర్ ఎంఈవో ను నియమించాలన్నారు. అలాఏ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టి అమలు చేయాలన్నారు. హన్మకొండ జిల్లాలో అలాగే తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జులై 12న ఛలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ముట్టడించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పరిమళ జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జశ్వంత్, సాయి, రాకేష్‌రెడ్డి, గణేష్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## లైబ్రరీకి రిటైర్డ్ ప్రొఫెసర్ పుస్తకాల వితరణ

ఎడ్యుకేషన్ కేయూ, జులై 8 ప్రభాతవార్త :



కేయూ లోని ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగానికి ప్రభుత్వ పాలన విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ గోపు సుధాకర్ విద్యార్థుల వ్యాయా జ నార్థం డిపార్ట్మెంట్ లైబ్రరీకి సోమవారం పుస్తకాలను వితరణ చేశారు. ఈసందర్భంగా ప్రభుత్వ పాలన విభాగాధిపతి ప్రొ.పెదమళ్ల శ్రీనివాసరావుమ మాట్లాడుతూ ప్రొ.గోపు సుధాకర్‌కు అభినందనలు, కృతజ్ఞతలు తెలియచేస్తూ విశ్వవిద్యాలయ అధ్యాపకులందరూ తమవిధిగా డిపార్ట్మెంట్ అభివృద్ధికి చేయూత అందించాలని తెలియచేశారు. కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు ప్రొ.తోపుచర్ల యాదగిరిరావు, డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు, డాక్టర్ చీకటి శ్రీను, డాక్టర్ ఉమాశంకర్, డా.మోహన్, పరిశోధక విద్యార్థులు విభాగం విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సమావేశాన్ని విజయవంతం చేయాండి

ప్రభాతవార్త- బాలసముద్రం:



ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ఆధ్వర్యంలో ఆదివారం పబ్లిక్ గార్డెన్‌లో జరిగిన క్రియాశీలక ఉద్యమకారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి గోధుమల కుమారస్వామి ఉమ్మడి జిల్లా చైర్మన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో 18న వరంగల్‌లో జరిగే సమావేశంకు హాజరైన మంత్రి ధనసరి సీతక్క, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ ఉద్యమ ఆకాంక్షలతో కూడిన రిప్రజెంటేషన్స్ అందించడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని స్వాగతిస్తూ ఉద్యమకారులు, ప్రజలు సబ్బండ వర్గాల ప్రజలు నియంత కేసీఆర్ పాలనను గద్దెదించిన విషయం ప్రస్తుత పాలకులకు తెలిసిన విషయమే. ప్రస్తుత పాలకులలో కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఉద్యమకారుల సంక్షేమంతో పాటు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుందని ఉద్యమకారులతో పాటు సబ్బండ వర్గాల ప్రజలు విశ్వసిస్తున్నారన్నారు. నిజాయితీతో తెలంగాణ కోసం పనిచేసిన ఉద్యకారులకు న్యాయం జరగాలంటే ఉద్యమకారులతో కమిటీ వేసి అక్రమాలు జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సమావేశం అభిప్రాయపడిందని, గతంలో ప్రభుత్వానికి ఇచ్చిన డిమాండ్లపై చర్చించడం కోసం ఈ నెల జులై 14 రోజున హన్మకొండలోని ములుగు రోడ్‌లో గల ముస్లిం మైనార్టీ ఫంక్షన్‌హాల్ నందు ఉదయం 11గంటలకు క్రియాశీలక ఉద్యమకారులతో చర్చించడానికి సమావేశం జరపడానికి నిర్ణయించినారన్నారు. కావున తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన ఉద్యమకారులు ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని, తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక విజ్ఞప్తి చేసింది. ఆదివారం పబ్లిక్ గార్డెన్‌లో జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకాకారులు దేవేందర్‌రెడ్డి, సరోత్తమ సూరి, అంజాద్, దుర్గాదాస్, అయితం, నగేష్‌తో పాటు 30మంది సీనియర్ ఉద్యమకారులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జన్మదిన వేడుకలు

రాయపర్తి, జులై 8 ప్రభాతవార్త :



నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆదేశాల మేరకు రాయపర్తి మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం వైఎస్ఆర్ జన్మదిన వేడుకలను పార్టీ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి బాణాసంచా కాల్చారు. కార్యక్రమంలో కృష్ణమాచార్యులు, మాచర్ల ప్రభాకర్, ఎస్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, చిర మల్లయ్య, ఎండి.అఫ్రోజ్‌ఖాన్,మచ్చ రమేష్,జైపాల్‌రెడ్డి,ఉల్లెంగుల యాదగిరి, నర్సయ్య, బాబు, భగవాన్, సుదర్శన్‌రెడ్డి, మచ్చ లక్ష్మీనారాయణ, గుగులోతు శ్రీను, భూక్య సమ్మయ్య, గౌస్‌ఖాన్, కిషన్, యాకూబ్, ప్రవీన్, డీజే శ్రీను, కుంట రాజు, చెడుపాక రాజు, గజ్జి శ్రీనివాస్,చిర శ్రీధర్, రఫీ,గజేంద్ర రెడ్డి, ప్రశాంత్, పిండింటి రవీందర్, నరసింహుల రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి

భీమదేవరపల్లి ప్రభాతవార్త:

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్‌లో వైఎస్సార్ జయతి కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. సోమవారం అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు ఏర్పాటు చేసిన వైఎస్సార్ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఏడ్రా హాజరై చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ నాయకుడు ఆదరి రవీందర్, మాజీ ఎంపీటీసీ బొల్లంపల్లి రమేష్, పొన్నాల మురళి, నేతల సంపత్, చిదురాల స్వరూప, గుడి కందుల శంకరయ్య, శంకర్, హరికృష్ణ, శారధ, స్వర్ణలత, కళావతి, మంజుల, తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆగస్టు 3వ తేది వరకు ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణకు ఆహ్వానం

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**
**-ఔత్సాహికులు 9100678543 నంబర్‌కు వాట్సాప్‌లో వివరాలు పంపాలి..**
**-ఐడిఓసి కార్యాలయంలో ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమానికి ఔత్సాహికులు తమ ఆవిష్కరణల వివరాలు ఆగస్టు 3వ తేది వరకు పంపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఇంటింటా ఇన్నోవేషన్ 2024 పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల ఔత్సా హికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇంటింటా ఇన్నోవేషన్ కార్యాక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశం ఔత్సాహికులకు చక్కటి వేదికగా నిలు స్తుందని జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్రంలో ఇన్నోవేషన్, సృజనాత్మకతను ప్రోత్సహించడానికి, తెలంగాణలోని మొత్తం 33 జిల్లాలు ఒకేసారి ఆయా జిల్లాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణ ప్రదర్శనను నిర్వహిస్తు న్నాయని, ఈ ప్రదర్శన జిల్లా స్థాయిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శనను నిర్వహిస్తున్నాయని, ఈ ప్రదర్శన జిల్లా స్థాయిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో పాల్గొనడానికి అన్ని రంగాల, వర్గాల ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని, గ్రామీణ ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణలు మొదలగునవి అంగీకరించబడతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణకు సంబంధించిన 6 వాక్యాలు, 2 నిమిషాల నిడివి గల వీడియో, ఆవిష్కరణ యొక్క 4 ఫోటోలు, ఆవిష్కర్త పేరు, ఫోన్ నెంబర్, వయసు, ప్రస్తుత వృత్తి, గ్రామం పేరు, జిల్లా పేరు తదితర వివరాలను 9100678543 నంబర్‌కు వాట్సాప్ చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇన్నోవేటర్స్ నుండి దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేది ఆగస్టు 3 వరకు ఉందన్న, అందుకున్న దరఖాస్తుల నుండి మొదటి షార్ట్‌లిస్ట్ తరువాత 5 ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేయబడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఆర్ఓ శ్రీనివాస్, జడ్పి సీఈవో విజయలక్ష్మి, డిఆర్డిఓ నరేష్, డిపిఓ నారాయణరావు, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, ఉద్యానవనాధికారి సంజీవరావు, సీపీఓ శామ్యూల్, సంక్షేమ అధికారి అవంతి, పిఆర్ఈఈ దిలిప్, ఈడియం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.**

*ములుగు జిల్లా, జులై 8, ప్రభాతవార్త :*



ప్రజావాణి కార్యక్రంలో ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, డిఆర్డివో శ్రీనివాస్ కుమార్, డిఎమ్‌హెచ్ఓ అప్పయ్య, ఎస్పీ ఈడి తుల రవి, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనిన, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయచంద్ర సివిల్ సప్లై మేజర్ బి రాంపతి, మైనార్జీ శాఖ అధికారి ప్రేమలత, జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు 9 మండలాల తహసీల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.శ్రీజ, సిహెచ్. మహేందర్ జి లతో కలిసి పాల్గొని ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవిన్యూ శాఖకు సంబంధించినవి (35), ఉద్యోగాలకు సంబంధించినవి (02), పెన్షన్‌లు (01), ఇతర శాఖలకు సంబంధించినవి (8), మొత్తం (46) ధరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ప్రజావాణి దనరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి అర్జీ దారుల సమస్యలను, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ

## సమాజానికి ఉపయోగపడే చిత్రాలను నిర్మించాలి

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

*పరకాల, జులై 8, ప్రభాతవార్త*

సమాజానికి ఉపయోగపడే చిత్రాలను నిర్మించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి కోరారు. హన్మకొండలోని నేరేళ్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో గుజ్జర్ అజయ్ నిర్మాణ సారథ్యంలో చాక్లెట్ షార్ట్ ఫిల్మ్, "ఏ ఏ క్రియేషన్స్" యూట్యూబ్ ఛానెల్‌ను రేవూరి ప్రకాష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచి సినిమాలు చేసే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని మత్తు పదర్థాలపై ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు రూపొందించిన చాక్లెట్ షార్ట్ ఫిల్మ్‌ను నిర్మించిన గుజ్జర్ అజయ్ టీమును అభినందిస్తున్నట్లు తెలిపారు. మంచి సినిమాలు చేసే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. వరంగల్ మహానగర పరిసర ప్రాంతంలో చాక్లెట్ షార్ట్ ఫిలింను నిర్మించి వరంగల్ నగరానికి మంచి పేరు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్న గుజ్జర్ అజయ్ టమ్‌ను అభినందించారు. నమ్ముకున్న వృత్తి పట్ల ఏకాగ్రతతో ఉంటే తన వృత్తిలో మంచి విజయాలు సాధిస్తారని అన్నారు. మంచి కథతో మంచి సినిమాను నిర్మిస్తే ఆ సినిమాను ప్రేక్షకులు ఆధరిస్తారని సమాజానికి ఉపయోగపడే మంచి సృజనాత్మక సందేశాత్మక చిత్రలను నిర్మించి వరంగల్ జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు. యువత గంజాయి మత్తు పదార్థాలను వినియోగించడం చట్టరిత్యా నేరమన్నారు. వీటిని వినియో గిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. పిల్లలపై తల్లిదండ్రులు నిఘా పెంచాలని, మత్తుకు బానిస కాకుండా చూడాలని సూచించారు. సమాజాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఆధారపడి ఉంది అన్నారు. గంజాయి మత్తు పదార్థాలు అరికట్టేందుకు ప్రజల సహకారం చాలా అవసరమని అన్నారు. మధ్యం, ధూమపానం, గంజాయి సేవించడం వల్ల నేడు రోడ్డు ప్రమాదాలు జరిగి మరణించిన వారిలో యువత అత్యధికంగా ఉన్నారని విచారం వ్యక్తం చేశారు. సైబర్ నేరాలు, డ్రగ్స్, దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తూ షార్ట్ ఫిల్ములు నిర్మించాలని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సినీ ఇండస్ట్రీని ఇటీవల ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.



## డిఈఓ సార్ మా ఊరి స్కూల్ పరిస్థితి చూడరా...

**-తరగతులు 7 టీచర్ ఒక్కరే**

*కాళేశ్వరం, జూలై 8, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అన్నారంలోని ఉన్నత పాఠశాలలో 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు 34 మంది విద్యార్థి విద్యార్థినిలు ఉండగా 34 మంది విద్యార్థిలకు ఒక్కరే ఉపాధ్యాయుడు ఉండడం గమనార్హం. 1 నుండి 7 వరకు కొన్ని అడ్మిషన్స్ కాలిగానే ఉన్నాయి గతంలో ఇదే పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు ఉండగా పదోన్నతితో ఒకరు వెళ్ళిపోగా మిగిలిన ఇద్దరు ఉపాధ్యాయులు స్థాన చలనంతో మరో పాఠశాలకు వెళ్లిపోయారు విద్యాశాఖ నిబంధనల ప్రకారం నూతన ఉపాధ్యాయులు జాయిన్ అయినా తరువాతనే వెళ్లవలసి ఉన్న నిబంధనలు ఉల్లంగించి వెళ్లడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 34మంది విద్యార్థులకు ఒక్కరే ఉపాధ్యాయుడు ఉండడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంగించిన పాఠశాల ఉపాధ్యాయులు ఎంఈఓపై చర్యలు తీసుకోవాలని డిఈఓ ను విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.




## జవాబు దారిగా ప్రజల సమస్యలను పరిష్కరించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



జవాబుదారిగా ప్రజల సమస్యలను పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధకారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి సందర్భంగా జిల్లా నలుమూల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించి సమస్యలు పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో 68 దరఖాస్తులు ప్రజావాణికి వచ్చాయని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. మండల స్థాయిలో ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహిస్తున్నామని, మండల పరిధిలోని సమస్య అయితే సంబంధిత తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేయాలని ఆయన స్పష్టం చేశారు. వచ్చే సోమవారం నుండి ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించబడిన అంశాలపై సమీక్ష నిర్వహిస్తామని, వచ్చి దరఖాస్తులు, పరిష్కరించబడినవి సమగ్ర నివేధికలతో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పి సీఈఓ విజయలక్ష్మి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఆవరణలో మహిళ శక్తి క్యాంటిన్ ప్రారంభం

*ములుగు జిల్లా, జులై 8, ప్రభాతవార్త :*



కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మహిళా శక్తి క్యాంటిన్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంగళవారం రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖమంత్రి ధనసరి అనసూయ సీతక్కచే మహిళా శక్తి క్యాంటిన్‌ను ప్రారంభిచనున్నమని క్యాంటిన్‌లో కావాల్సిన వంట సామాగ్రి ఫర్నీచర్, రిఫ్రిజిరేటర్‌తో పాటు ఇతర వస్తువులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ శ్రీనివాన్ కుమార్ పాల్గొన్నారు.

## నెలవారి చిట్టీలపేరుతో మోసం

**ఐదు కోట్ల వరకు వసూలు చేసిన కుటుంబం అరెస్టు**

*వరంగల్ క్రైమ్, జులై 8, ప్రభాతవార్త :*



చిట్టీల పేరుతో ఇరుగు పొరుగు వారిని నమ్మించి ఐదు కోట్ల వరకు వసూలు చేసిన కుటుంబాన్ని వరంగల్ పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ కార్యా లయంలో ఇన్స్‌పెక్టర్ మల్లయ్య వివరాలు వెల్లడించారు. అండర్ రైల్వే గేట్ ప్రాంతానికి చెందిన పుప్పాల రాజేందర్ అతని కుటుంబ సభ్యులు కలిసి ప్రబుత్వ అనుమతిలేని మహాలక్ష్మి చిట్టి పేరుతో నెలవారి వసూళ్లను ప్రారంభించారు. అలాగే మహాలక్ష్మి పరిపాలన సంఘం ఏర్పాటు చేసి 275 మంది సభ్యుల నుండి డిపాజిట్ల రూపంలో సుమారు 5 కోట్ల వరకు వసూలు చేసి మోసం చేశారని మెన్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని వారి ఫిర్యాదు మేరకు పోలీసులు పుప్పాల రాజేందర్ అతని కొడుకు భార్య కూతురుపై కేసు నమోదు చేసి కోర్టు ముందు హాజరు పరిచినట్టు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ప్రజలు ఇలాంటి ప్రభుత్వ అనుమతి లేని ప్రైవేట్‌చిట్టీలు వేసి మోసపోకూడదని విజ్ఞప్తి చేశారు.

# సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం పోలీసుల కర్తవ్యం

### వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా





*వరంగల్ క్రైమ్, జులై 8, ప్రభాతవార్త :*

సైబర్ నేరగాళ్ల చేతుల్లో ప్రజలు మోసపోకుండా వారిలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించడమే సైబర్ వారియర్ల ప్రధాన కర్తవ్యమని వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. వరంగల్ పోలీస్ కమీషనర్ రేట్ సైబర్ క్రైమ్స్ విభాగం ఆధ్వర్యంలో కమీషనరేట్‌కు చెందిన సైబర్ వారియర్లతో వరంగల్ పోలీస్ కమీషర్ సోమవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సైబర్ క్రైమ్స్ విభాగం అధికారులు, వివిధ పోలీస్ స్టేషన్లకు చెందిన సైబర్ వారియర్లు పాల్గొని ఈ సమావేశంలో ముందుగా పోలీస్ కమీషనర్ స్టేషన్ల వారిగా నమోదుయిన సైబర్ నేరాలపై ఆరా తీయడంతో పాటు సైబర్ నేరాల నియంత్రణకై సైబర్ వారియర్లు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ బాధితుల సొమ్మును దోచుకొని బాధితుల ఫిర్యాదుతో సైబర్ నేరస్థుడికి సంబంధించిన బ్యాంక్ ఖాతాలనునలిపివేసిన కేసుల్లో తక్షణమే కేసులు నమోదు చేయాల్సి ఉంటుందని సైబర్ నేరాల్లోని నేరస్తులకు సంబంధించిన పిటి వారేంట్లను పరిష్కరించడంతో పాటు, నిలిపివేసిన సైబర్ నేరగాళ్ళ బ్యాంక్ ఖాతాలోని డబ్బు తిరిగి బాధితులకు అందేవిదంగా అధికారులు ప్రభుత్వం సూచించిన ఎస్.ఓ.పి.ని అనుసరిస్తూ బాధితులకు సత్వరమే న్యాయం అందించేందుకు స్టేషన్ అధికరులు ముందుకు రావాలని, ప్రధానంగా ప్రజలు సైబర్ నేరాలకు గురౌవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాలు జరిగే తీరుతెన్నులపై ప్రజలతో పాటు విద్యార్థులు, యువతకు తెలియజెప్పే విధంగా సైబర్ వారియర్లు ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని. అలాగే పెండింగ్ కేసులను పరిష్కరించే దిశగా స్టేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని పోలీస్ కమీషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపి రవి, సైబర్ క్రైమ్స్ విభాగం, ఎసిపి విజయ్‌కుమార్, వర్టికల్స్ ఇన్‌చార్జ్ ఏసిపి జనార్ధన్ రెడ్డి, సైబర్ క్రైమ్స్, ఇన్స్‌పెక్టర్ రవి, ఎస్ఐలు చరణ్, శివతో ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్య సాధనకు కృషి చేయాలి

### మొక్కలను నాటేందుకు అందరూ భాగస్వాములు కావాలి

### కలెక్టర్ సత్య శారద

### వనమహోత్సవంపై డీఆర్ఎఫ్‌లలో సమీక్ష సమావేశం

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

వన మహోత్సవంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అటవీశాఖ అధికారి అనుజ అగర్వాల్, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి వన మహోత్సవంలో నాటే మొక్కల పురోగతిపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2024 సంవత్సరంలో జిల్లా అధికారులు శాఖల వారీగా వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటాలని సూచించారు. నిర్దేశిత లక్ష్యాలను అధిగమించేలా అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. లక్ష్య సాధన కోసం అనువైన స్థలాలు గుర్తించి మొక్కలు నాటడంతో పాటు జియో ట్యాగింగ్ పూర్తి చేయాలని, ఏక కాలంలో ఈ పనులు జరగాలన్నారు. జిల్లాలో నిర్దేశించిన 25,58,317 మొక్కలు నాటే లక్ష్యాన్ని వివిధ శాఖల ద్వారా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలకు రూపొందించిన సమయంలో జిల్లా మంత్రులను, ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. జిల్లా అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్ మాట్లాడుతూ ఈ ఏడాది వనమహోత్సవంలో జిల్లా మొక్కలు నాటే లక్ష్యాన్ని సమష్టిగా కృషి చేయాలన్నారు. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఓ కౌసల్యాదేవి, జడ్పీ సీఈవో రామిరెడ్డి, డీఎంహెచ్ఓ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వినతులను త్వరగా పరిష్కరించాలి

### కలెక్టర్ సత్య శారద

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

ప్రజా వాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన వినతులను త్వరగా పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాని కార్యక్రమంలో జిల్లాలలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలపై 118 వినతులు కలెక్టర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షణ్ణంగా పరిశీలించి నిర్థిష్ట గడవులోగా పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్‌డీఓ కౌసల్యదేవి, జడ్పీ సీఈవో రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





**డయేరియా వ్యాధిని నిర్మూలిద్దాం : కలెక్టర్**

జిల్లాలోని ప్రతీ గ్రామంలో ఓఆర్ఎస్ కార్నర్ ఏర్పాటు చేసి ఎవరికైనా డయేరియా వ్యాధి వచ్చినట్లయితే వెంటనే తగు చర్యలు తీసుకొని ఎలాంటి ప్రాణహాని లేకుండా కాపాడాలని కలెక్టర్ సత్య శారద ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో డయేరియాను నిర్మూలిద్దాం అనే అంశంపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వివిధ శాఖలతో సమన్వయ పరుచుకొని ప్రతి గ్రామంలో ప్రజలకు డయేరియాపైన అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటరమణ మాట్లాడుతూ డయేరియా సాధారణంగా వ్యక్తిగత పరిశుభ్రత లేకపోవడం, కలుషితమైన నీటిని సేవించడం, సురక్షితమైన తిను పదార్థాలను తీసుకోకపోవడం, అపరిశుభ్రమైన వాతావరణం వల్ల డయేరియా వ్యాధి వ్యాప్తి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీహెచ్ఎంహెచ్‌వో డాక్టర్ ప్రకాశ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కూడా చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఇనుగాల

### -అభినందనల వెల్లువ

### -ఓరుగల్లు నగర అభివృద్దే నా లక్ష్యం

### -ఈ పదవి కార్యకర్తలకు అంకితం

### -అదిష్టానానికి రుణపడి ఉంటా

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

వరంగల్ కూడా చైర్మన్‌గా ఇనుగలా వెంకట్రామ్‌రెడ్డి సోమవారం హనుమకొండ కూడా కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలకు ముందే 35 రాష్ట్ర స్థాయి కార్పొరేషన్లకు తెలంగాణ ప్రభుత్వం చైర్మన్‌లను నియమించిన విషయం తెలిసిందే. కాగా పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి 35 కార్పొరేషన్‌లకు చైర్మన్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా ఇనుగాల ఎమ్మెల్యేలు నాయిని



రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, కడియం శ్రీహరి, ఎంపి కావ్య, నగర మేయర్ గుండు సుధా రాణి, నగర కమీషనర్ సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. ఓరుగల్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ముఖ్యనేతలు ఇనుగాలను కలిసి అభి నందించారు. కార్యకర్తలతో హన్మకొండ కూడా కార్యాలయం కిక్కిరిసింది. బాధ్యతలు చేపట్టిన అనంతరం కూడా చైర్మన్ ఇనుగులా వెంకట్రామ్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ అదిష్టానం మంత్రులు, ఎమ్మెల్యేలు, సీఎం రేవంత్‌రెడ్డికి రుణపడి ఉంటానని ఈ పదవి కాంగ్రెస్ కార్యకర్త కృషియేనని, ఓరుగల్లు జిల్లా మంత్రుల, ఎమ్మెల్యేల సహకారంతో ఓరుగల్లు పట్టణాభివృద్ధికి కృషి చేస్తానని ఇనుగాల అన్నారు. ప్రత్యేకంగా సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఇనుగాల తెలియజేశారు.







# న్యాయవాదుల పట్ల పోలీసుల దురుసు ప్రవర్తన మానుకోవాలి ఇంతేజర్ గంజ్ సిఐ ని సస్పెండ్ చేయాలి

### వరంగల్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తీగల జీవన్ గౌడ్

*వరంగల్ క్రైమ్, జులై 8, ప్రభాతవార్త :*



న్యాయవాదుల పట్ల పోలీసుల దురుసు ప్రవర్తన మానుకోవాలని వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం వరంగల్ హనుమకొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమంకొండ అదాలత్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తీగల జీవన్ గౌడ్ మాట్లాడుతూ వరంగల్ కాశి బుగ్గ ప్రాంతంలో ఎలాంటి ఆంక్షలు లేని ప్రాంతంలో న్యాయవాది వినయ్ కుమార్ పట్ల ఇంతేజర్ గంజ్ పోలీస్ స్టేషన్ సీఐ శివకుమార్ దురుసుగా ప్రవ ర్తించారని అతని మాటలు సోషల్ మీడియాలో కూడా వైరల్‌గా మారా యని వెంటనే అతను న్యాయవాదులకు క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో అతని సస్పెండ్ చేసే వరకు మా కార్యచరణ రూపొందిస్తామని హెచ్చ రించారు. భద్రాచలంలో కూడా సీనియర్ న్యాయవాది శివప్రసాద్ పై అక్కడి పోలీసులు అమానుషంగా ప్రవర్తించారని మొత్తంగా న్యాయ వాదుల పట్ల పోలీసుల తీరు కక్షపూరితంగా ఉందని ఇలాంటి ఘట నలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ హనుమకొండ బార్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ప్రజావాణిలో ప్రజలు అందించే దరఖాస్తులకు అధికారులు సకాలంలో స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ఆదేశించారు. సోమవారం జిల్లాకేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా భూ సమస్యలపై దేవరుప్పుల, బచ్చన్నపేట, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ మండ˘లాలకు చెందిన పలువురు బాధితులు వారి సమస్యలపై కలెక్టర్‌ను కలిసి దరఖాస్తులు అందించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంబం ధిత దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని బాధితులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, పింకేష్‌కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవోలు కొమురయ్య, వెంకన్న, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ మొగులప్ప, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శానిటేషన్‌పై అధికారులు ప్రత్యేకశ్రద్ధ వహించాలి

## -జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లాకలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో గ్రీవెన్స్ దరఖాస్తులతోపాటు సీఎం గ్రీవెన్స్ దరఖాస్తుల పరిష్కారం,ప్రభుత్వ కార్యాలయాలలో శానిటేషన్, ధరణి, రిజిస్ట్రేషన్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలలో శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అలాగే వర్షాకాలం కావడంతో రికార్డులను జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. రిజిస్ట్రేషన్లు ఏరోజుకారోజు



జరగాలని జాప్యం తగదని, అదేరోజు జరిగేలా చర్యలు తీసుకోవలని నోడల్‌అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ దరఖాస్తులు ఎక్కువగా బచ్చన్నపేట,జనగామ, లింగాలఘణపురం, రఘునాథపల్లి, పాలకుర్తి తదితర మండలాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అదేవిధంగా సీఎం కార్యాలయం నుంచి వచ్చిన ప్రజావాణి విజ్ఞప్తులకు కూడా ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాల న్నారు. విద్యార్థుల అడ్మిషన్స్ కౌన్సిలింగ్ జరుగుతున్నందున కులధ్రువీరణ పత్రాలను సకాలంలో జారీచసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాల యాలలో వినియోగిస్తున్న సామాగ్రి వివరాలు నివేదిక రూపంలో సత్వరమే అందించాలన్నారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, పింకేష్‌కుమార్, డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జనగామ, స్టేషన్‌గన్‌పూర్ ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీఆర్‌డీవో మొగులప్ప, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నూతన ఆవిష్కరణలతో జిల్లా కీర్తిని పెంచాలి

### జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



నూతన ఆవిష్కరణలతో జిల్లా కీర్తిని ఇనుమడింపచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో అధికారులతో కలిసి ఇన్నోవేటర్ కార్యక్రమంపై రూపొందించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రదర్శింపచేసే నూతన ఆవిష్కరణలను ప్రతీ ఒక్కరూ ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు చేపట్టాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ఔత్సాహికులు ఆవిష్కరణలతో తమ ప్రతిభకు పదును పెట్టే అవకాశం ఉందన్నారు. విద్యతో నిమిత్తం లేకుండా ఆలోచనలే ప్రాతిపదికగా పెట్టుబడి పెడుతూ మరిన్ని ఆవిష్కరణలను చేపట్టేందుకు ఈ అవకాశాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని ఇది మంచి అవకాశంగా భావించాలన్నారు. ఆవిష్కరణలపై విద్యాశాఖ అధికారులతోపాటు పలు శాఖల అధికారులు పాఠశాలలతోపాటు గ్రామాల్లో ఈ కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం చేసి అవగాహన కల్పించాలన్నారు. కాగా, గ్రామీణుల, విద్యార్థుల, వ్యవసాయరంగం, సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలకు సంబంధించిన ఈ ఆవిష్కరణల ప్రదర్శన ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉంటుందని తెలిపారు. ఆసక్తిగల వారు ఆవిష్కరణ పేరు, ప్రదర్శనకు గల రెండునిముషాల వీడియో, ఆవిష్కరణలకు సంబంధించిన నాలుగు ఫోటోలు, వంద పదాలతో రాసి తెలంగాణ ఇన్నోవేషన్ సెల్‌కు పంపించాలని సూచించారు. పేరు, వయస్సు, ఫోటో వృత్తి

## చిల్పూర్‌లో ఘనంగా కడియం జన్మదిన వేడుకలు

చిల్పూర్, జూలై 8 ప్రభాతవార్త :



స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక వర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే కడియం శ్రీహరి 72వ జన్మది నం సందర్భంగా చిల్పూర్ గుట్ట శాశ్వత ధాత, దేవాలయ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై చిల్పూర్ మండలకేంద్రంలో శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే పేరుమీద అర్చన చేయించి అనంతరం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మామిడాల లింగారెడినడ, బొమ్మశెట్టి బాలరాజు, పోలాపెల్లి రంజిత్‌రెడ్డి, వెంకటేశ్, ఏదునూరి రవీందర్, రంగు రమేష్, ఇల్లందుల విజయ్, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో పెట్రోల్‌బాటిల్‌తో వికలాంగుడి ఆందోళన

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



తనకు పెన్షన్ రావడంలేదని జనగామ కలెక్టరేట్‌లో ఓవికలాంగుడు పెట్రోల్‌బాటిల్‌తో ఆందోళన చేపట్టిన సంఘటన సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో నెలకొంది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బచ్చన్నపేట మండలంలోని ఆలీంపూర్ గ్రామానికిచెందిన పాకాల రమేష్ ప్రమాదంలో ఓ కాలు కోల్పోగా 2022సంవత్సరంలో సదరన్ క్యాంపు ద్వారా వికలాంగుల ధ్రువీకరణ పత్రం పొందాడు. అప్పటినుంచి ఇప్పటివరకు ఆలీంపూర్ గ్రామపంచాయతీతోపాటు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశాడు. తాను పెన్షన్‌కోసం తిరగని ప్రభుత్వ కార్యాలయం లేదని, ఎలాంటి అంగవైకల్యం లేనివారికి పెన్షన్ వస్తుందని ఈసందర్భంగా ఆరోపించారు. తనకు కాలు లేకపోవడంతో కుటుంబాన్ని పోషించడం భారమవుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ఆదుకుని తనకు పెన్షన్ వచ్చేలా చూడాలని కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఆందోళన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ స్పందించి అధికారులకు సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు.

## శోభాయమానంగా సాగిన జగన్నాథుడి రథయాత్ర

జనగామ టౌన్, జూలై 8 ప్రభాతవార్త :



జనగామ జిల్లాకేంద్రంలో పూరి జగన్నాథు డి రథయాత్ర సోమ వారం శోభాయ మానంగా సాగింది. హరేరామ హరేకృష్ణ భక్తబృం దం గీతాశ్రమం జనగామవారి ఆధ్వర్యంలో జరిగిన ఈ రథయాత్రలో భక్తులు పెద్దసంఖ్యలో హాజరై జై జగన్నాథ్, హరిబోల్ నినాదాలతో రథాన్ని లాగారు. నేత్రపర్వంగా సాగే జగన్నాథుడి రథయాత్ర ఉత్సవాన్ని వీక్షించేందుకు జనగామ చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. రథయాత్ర ను జనగామ బస్టాండ్ నుంచి నెహ్రూపార్కు గణేష్ గుడి మీదుగా రైల్వేస్టేషన్ వరకు కోలాటాలు, భక్తి పాటలతో ఘనంగా నిర్వహించారు. రథయాత్ర అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ధనుంజయ పండిత్ దాస్, శ్రీసనాతన్‌దాస్ కె.సునీల్‌ప్రభు, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, రామకృష్ణ, శ్రీకాంత్, బైరు వెంకన్న, సోమిరెడ్డి, హరిశ్చంద్రగుప్తా తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ఘనంగా వైఎస్ఆర్ జన్మదిన వేడుకలు

తరిగొప్పుల, జూలై 8 ప్రభాతవార్త :



తరిగొప్పుల మండలకేంద్రంలో దివంగత నేత స్వర్గీయ డాక్టర్ వైఎస్సార్ 75వ జయంతి సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి ఆధ్వర్యంలో సోమవారం వైఎస్ విగ్రహానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం యాదగిరి మాట్లాడుతూ వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ప్రజలకోసం ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనుడని, మహిళలకు పావలావడ్డీ రుణాలు,ఆరోగ్య బీమా, జలయజ్ఞం లాంటి మరెన్నో పథకాలను ప్రజలకు అందించిన మహానాయకుడని గుర్తుచేస్తూ నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు

రఘునాథపల్లి, జూలై 8 ప్రభాతవార్త :



నియోజక వర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడు కలను రఘు నాథపల్లి మండల కేంద్రంలో పెద్ద ఎత్తు న నిర్వహించారు. సోమవారం రఘునాథపల్లి మండలకేంద్రంలోని బస్టాండ్ వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కడియం అభిమానుల సమక్షంలో కేక్ కట్‌చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ జడ్పీటీసీ మారజోడు రాంబాబు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా ఉన్న కడియం శ్రీహరి దేవాదుల ప్రాజెక్టును రూపకల్పన చేసి నియోజకవర్గానికి గోదావరి జలాలను అందించారన్నారు. రానున్న రోజుల్లో కడియం శ్రీహరి నాయకత్వంలో మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్, లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కోళ్లరవిగౌడ్, నాయకులు గొరిగెరవి, మాజీ వైస్ ఎంపీపీ మల్కాపురం లక్ష్మయ్యగౌడ్, నాయకులు గడ్డమీది కిరణ్, చెంచు రమేష్, లోనె శ్రావణ్, కడియం యువసేన అధ్యక్షులు వడ్లకొండ శివప్రసాద్, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కస్తూర్బాలో తాగునీటి వాటర్‌బాటిల్‌లో యాసిడ్ కలకలం

### - ఆలస్యంగా వెలుగుచూసిన వైనం

తరిగొప్పుల, జూలై 8 ప్రభాతవార్త :

తరిగొప్పుల మండలకేంద్రంలోని కస్తూర్బా ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు తాగే మంచినీటిలో యాసిడ్ కలవడంతో ఓ విద్యార్థిని అస్వస్థతకు గురైన సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. సంఘటనకు సంబంధించి విద్యార్థులు తెలిపిన వివరాల మేరకు... పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న శివరాత్రి ఇందు ఆదివారం వ్యాయామం ముగించుకున్న విద్యార్థిని నీరు తాగేందుకు వెళ్లగా గుర్తుతెలియని వ్యక్తులు శివరాత్రి ఇందు వాటర్ బాటిల్‌లో యాసిడ్ కలపడంతో తెలియక ఆ నీరు తాగిన ఇందు తీవ్ర అస్వస్థతకు గురైంది. దీంతో చికిత్స నిమిత్తం పాఠశాల సిబ్బంది విద్యార్థినిని జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించి కోలుకున్న అనంతరం సోమవారం విద్యార్థిని ని తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిసింది. ఈసంఘటన ఆలస్యంగా వెలుగులోకి రాగా ఈవిషయమై వివరణకు పాఠశాల ఎస్ఓ రజితకు ఫోన్‌చేయగా ఎత్తకపోవడం గమనార్హం.

# ఘనంగా వైయస్ఆర్ జయంతి వేడుకలు

నర్సంపేట, జులై 8, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత స్వర్గీయ ముఖ్యమంత్రి రైతుబాంధవుడు వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ చిత్రపటానికి నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర యాకుబ్‌రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి.మసూద్, పట్టణ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు పంబి వంశీ, ఆదెపు రమ, లక్ష్మీ, జ్యోతి, కాజాబి, నాదెం నగేష్, మోటం రవి, బాణాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండలో....

మండలంలోని సూరిపల్లి గ్రామంలోని క్రాస్ రోడ్డు సమీపంలో ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద సూరిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం డా.వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ హాజరై వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. ఆరోగ్యశ్రీ పథకంలో పేదలకు కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం అందించారని అన్నారు. 108 సేవలతో పాటు అనేక సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందించిన గొప్ప వ్యక్తి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. రుణమాఫీ చేసి రైతుల కష్టాలను తీర్చాడని తెలుగు రాష్ట్రాలలో తన అభివృద్ధి



పనులతో ప్రజల గుండెల్లో చెరగని ముద్రగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మిగిలిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందుల కవిరాజ్, మాజీ సర్పంచ్ సింగారపు గీతా భాస్కర్, మాజీ వార్డు మెంబర్ దారావత్ సుధాకర్, గద్దం రాజు, దొమ్మట అశోక్, నాయకులు పోగుల శ్రీనివాస్, ధావత్ గౌతం, గనిగంటి శ్రీనివాస్, తాడెం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండిలో...

స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదలకు అండగా నిలిచాడని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని గిర్నిబావిలో సోమవారం పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దంజ్యానాయక్, ఒలిగె నర్సింగరావు, జయరామ్‌నాయక్, వెండి సక్కుబాయి, ఎడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, శివాజీ, కొత్తకొండ వర్మ, అమ్మ రోహిత్, కోరె రాజేష్, బండారి ప్రకాష్, రేవూరి వెంకటరెడ్డి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో...

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు మండలంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకను పురస్కరించుకొని మండలంలోని లింగగిరి ఎక్స్ రోడ్డు, వైయస్ఆర్ విగ్రహానికి పూలమాల వేశారు. అలాగే కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఇందులో గ్రామ పార్టీ నాయకులు సప్పిడి బుచ్చయ్య, బొల్లెపల్లి అయిలయ్య, అనుముల సుధాకర్, స్పిడి సాగర్, తాడెం ప్రభాకర్, కుక్కల అశోక్, కుక్కల శివ, దాసరి చిన్న, కట్టయ్య, అక్బర్, కురపాటి సదయ్య, దాసరి యాకాంతం, కడగండ్ల యాకయ్య, లవకుశరావు, భాస్కర్, పెరుమాండ్ల శ్రీను, కట్కూరి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో...

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఆరోగ్యశ్రీ పథకం ప్రధాత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా వైయస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి సారిగా ఏకకాలంలో రైతుల రుణమాఫీ చేసిన మహనీయుడని అదేవిధంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి దేశవ్యాప్తంగా అమలయ్యే విధంగా పార్లమెంట్‌లో బిల్లు ఆమోదింప చేసిన మహనీయుడు వైయస్ఆర్ అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్లు ఇస్తారు శేఖర్‌గౌడ్, వైనాల అశోక్, మండల ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బావ్‌సింగ్, నాయకులు చరణ్‌సింగ్, మునేందర్, పూల్‌సింగ్, రవీందర్, తిరుపతి, మహేష్, ఐలయ్య, కుమారస్వామి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

నల్లబెల్లి, జులై 8, ప్రభాతవార్త



అనుభవం, అంకిత భావం అర్హత కలిగిన ఉపాధ్యాయులచే బోధించబడే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని నల్లబెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంబి వసంత పేర్కొన్నారు. సోమవారం పాఠశాలలోని విద్యార్థులకు టై, బెల్టు వితరణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. పాఠశాలలోని గణితశాస్త్రం బోధిస్తున్న ఉపాధ్యాయురాలు అడ్లగూడూరి పద్మజ తన మాతృమూర్తి జ్ఞాపకార్థం సుమారు రూ.ఏడు వేల విలువ చేసే టై, బెల్టులను ప్రధానోపాధ్యాయురాలు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఉన్నా ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయాలంటే విద్యార్థుల తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఆమె గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఉన్నప్పటికి సమాజంలోని ఆర్భాటం కోసం ప్రైవేటు పాఠశాలల్లో లక్షలు కుమ్మరించి చదువు కొనుక్కోవాల్సిన పరిస్థితి నెలకొనడం బాధాకరమన్నారు. అనంతరం గత సంవత్సరం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారని అదే స్ఫూర్తితో ఈ విద్యా సంవత్సరంలో మరోమారు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆమె విద్యార్థులకు సూచించారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు టై, బెల్టులను అందించిన ఉపాధ్యాయురాలు పద్మజను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది కుమారస్వామి, సంతోష్‌కుమార్, అన్నాదేవి, బుచ్చన్న, కొమురయ్య, జ్యోతి, హేమ, శంకరయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఆర్ కార్మికులకు వేతనాలు పెంచాలి

### -వరంగల్ జిల్లా కలెక్టర్ ఏఐసిటి ఆధ్వర్యంలో వినతి

నర్సంపేట, జులై 8, ప్రభాతవార్త

ఎన్ఎంఆర్ కార్మికులకు వేతనాలు పెంచాలని స్థానిక ఏఐసిటియు ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్‌కు మెమోరాండం అందించారు. అనంతరం ఏఐసిటియు వరంగల్ జిల్లా కార్యదర్శి సుంచు జగదీష్ మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీలో వివిధ కేటగిరి 13మంది పనిచేస్తున్న ఎన్ఎంఆర్ కార్మికులకు జీతాలు పెంచాలని అన్నారు. 21-12-23నాడు ఎన్ఎంఆర్ కార్మికులకు వేతనాలు పెంచాలని జీవో విడుదల చేసిన ఇప్పటి వరకు జీతాలు పెంచకపోవడం, ఉన్న జీతాలు రెగ్యులర్గ ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. సర్క్యులేషన్ ప్రకారం వేతనాలు పెంచాలని కార్మికులు పదే పదే అధికారులను అడిగి కూడా ఎలాంటి స్పందన లేకపోవడం నిర్లక్ష్యం వ్యవహరించడం జరుగుతుందని తక్షణమే ఎన్ఎంఆర్ కార్మికులకు వేతనాలు పెంచాలని, సకాలంలో జీతాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్, రాగినేని ఐలయ్య, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## కుల వేదింపులకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, జులై 8, ప్రభాతవార్త



కుల వేధింపులకు మృతిచెందిన దళిత ఎస్ఐ శ్రీనివాస్ మరణంకు రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర డీజీపీలు ప్రత్యేకమైన కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆర్‌పిఐ రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య అన్నారు. ఉమ్మడి వరంగల్‌జిల్లా అధ్యక్షులు శ్రీరాముల పైడి అధ్యక్షతన నర్సంపేట పట్టణ కేంద్రంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకేశ్వరపు రమేష్ మట్లాడుతూ తీవ్రంగా కుల వేదింపులు తనమీద సర్కిల్ ఇన్స్‌పెక్టర్, స్టేషన్ సిబ్బంది గురిచేస్తున్నారని జిల్లా ఎస్పీ, రాష్ట్ర డీజీపీలకు మృతుడు ఫిర్యాదు చేసిన ఉన్నత అధికారులు పట్టించుకోలేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డితో చెప్పి ఎస్ఐ ఉద్యోగం తీసివేస్తామని సీఐ బెదిరించినా ఉన్నతాజకారులు నిర్లక్ష్యం చేయడంతోనే నీతిజాయితీతో విధులు నిర్వహించిన ఎస్ఐ చనిపోయారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కారయదర్శి అంకేశ్వరపు రమేష్, శ్రీరాముల పైడి, ఎండి ఆసింబేగం, పీసరి రజిత, గునిగంటి రమేష్, ఎండి సాహెదబేగం, బాణాల మరియ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నల్లబెల్లి, జులై 8, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్య మై విజయ వంతం చేయాలని నారక్కపేట పంచాయతీ కార్యదర్శి రహీమ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం ప్రభుత్వం సూచించిన వన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగాల అశోక్, గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామి ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రమౌళి, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

# కురుస్తున్న వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -జయశంకర్ భూపాలపల్లి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఎడతెరిపి లేకుండా నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల వల్ల నీటి ప్రవాహంతో పొంగిపొర్లే అవకాశం ఉందని, ప్రజలు పొంగిపోర్లుతున్న వాగులు దాటకుండా నియంత్రణ పాటించాలని అన్నారు. అలాగే శిధిలావస్థలో ఉన్న ఇండ్లు, వంగిన విద్యుత్ స్థంబాలు, వంగిన చెట్లతో



జాగ్రత్తగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఏదైనా సహాయతకు సంబంధిత ఎంపీడివో లేదా సహాయతకు సంబంధిత ఎంపీడీవో లేదా ఎమ్మార్వో కార్యాలయంలో సంప్రదించాలని ఆయన ప్రజలకు సూచించారు.

# జర్నలిస్ట్ పిల్లలకు ఫీజు రాయితీ

## -ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్

## -జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేసిన జర్నలిస్టులు

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో చదువుతున్న వర్కింగ్ జర్నలిస్ట్ పిల్లలకు 50% శాతం ఫీజు రాయితీని కల్పిస్తూ సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్‌కు చెందిన వర్కింగ్ జర్నలిస్టులు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతి పత్రం అందజేయగా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి రాయితీ కాపిని జర్నలిస్ట్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు జిల్లాలోని జర్నలిస్ట్‌లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్‌లు ఎడ్ల సంతోష్, పావుశెట్టి శ్రీనివాస్, బెల్లం తిరుపతి, తడుక సుధాకర్‌లు ఉన్నారు.

# ఆపదలో ఆదుకున్న మంత్రి శ్రీధర్ బాబు

## -రూ. 1,80,000 ఎల్ ఓ సి అందజేత

మల్హర్‌రావు, జూలై 8, ప్రభాతవార్త



మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన మంథని సమ్మయ్య తొంటి మార్పిడి సమస్యకి సంబంధించి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలుపగా వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 1,80,000 వేల ఎల్‌ఓసి మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఆపద కాలంలో సహాయం కోరిన వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆపదలో ఆదుకున్న మంత్రి శ్రీధర్ బాబు

## -రూ. 1,80,000 ఎల్ ఓ సి అందజేత

మల్హర్‌రావు, జూలై 8, ప్రభాతవార్త

మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన మంథని సమ్మయ్య తొంటి మార్పిడి సమస్యకి సంబంధించి నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలుపగా వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 1,80,000 వేల ఎల్‌ఓసి మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఆపద కాలంలో సహాయం కోరిన వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పారిశుద్ధం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

## ప్రజా వాణిలో ఎంపిడి సురేష్‌కు వినతి పత్రం

## సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్

టేకుమట్ల, జూలై 08, ప్రభాతవార్త



ప్రస్తుత వర్షాకాలంలో గ్రామాలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించి పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని ఎంపిడిఓ సురేష్ కు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ సోమవారం తహశీల్దార్ నిర్వహిస్తున్న ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. ఆయన అందజేసిన అవినీతి పత్రంలో ప్రస్తుత వర్షాకాలంలో పరిసరాల పరిశుభ్రత పాటించకపోతే ప్రజలు అనేక రోగాల బారిన పడే అవకాశం ఉందని గ్రామాలలో అనేక చోట్ల మురుగు నీటి కాలువలు నిల్వ ఉన్నాయని, మురుగు నీటి కాలువను తక్షణమే శుభ్రం చేయాలని, నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్, కిరోసిన్ ఆయిల్, దోమల మందు పిచికారి చేయాలని గ్రామీణ ప్రాంత రోడ్ల వెంబడి పిచ్చి మొక్కలు గడ్డి ఎక్కువగా ఉన్నందున గడ్డి మందు పిచికారి చేసి, పిచ్చి మొక్కలను తొలగించాలని సంబంధిత అధికారులను కోరారు.

# ఆపరేటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

భూపాలపల్లి, జూలై08, ప్రభాతవార్త



ఉచిత వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్ హుస్సేన్ తెలిపారు. భూపాలపల్లి ఏరియాలోని పరిసర, ప్రభావిత ప్రాంత గ్రామాల నిరుద్యోగ యువత కోసం ఉచితంగా ఓల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణ సింగరేణి ఆద్వర్యంలో ఇప్పించటం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన వారు పదవ తరగతి పాస్ అయి హేవీ వెహికిల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి మూడు సంవత్సరాల అనుభవం కలిగిన వారు, వయస్సు 18 నుంచి 35 ఏళ్ల లోపు ఉన్న వారు ఈనెల 10న భూపాలపల్లి ఏరియా ఎంవిటీసీలో ధరఖాస్తు చేసుకోవాలని, శిక్షణ కార్యక్రమం ఈనెల 15 నుండి ఉంటుందని వివరించారు.

# వేలిముద్రల విధానంను తొలగించాలి

భూపాలపల్లి, జూలై08, ప్రభాతవార్త



భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు వేలిముద్ర వేయాలని తీసుకువచ్చిన నిర్ణయాన్ని రద్దు చేయాలని ఏఐటియుసి భూపాలపల్లి జిల్లా నాయకులు కుడుదుల వెంకటేష్ డిమాండ్ చేశారు. అలాగే కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్న కార్మికులకు వేలిముద్ర ఓటీపీ సిస్టంను తొలగించాలన్నారు. బీఓసీ సాఫ్ట్‌వేర్ అప్డేట్ చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులకు కొత్త కార్డులు ఇచ్చే సందర్భంగా లేబర్ కార్డులు సాఫ్ట్‌వేర్ స్లోగా ఉండటం వలన రెన్యూవల్ కావటం లేదని అన్నారు. వేలిముద్ర విధానంను రద్దు చేయటంతో పాటు భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఈమేరకు కలెక్టర్‌ను కలసి సమస్యను వివరించగా పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ వలీ, బండారి లావణ్య, బీముని శేఖర్, సిద్దం రాజు, గౌతం, నారాయణ, లక్ష్మిరాజం, రవి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు బ్లాకుల వేలంను నిలిపి వేయాలి

భూపాలపల్లి, జూలై08, ప్రభాతవార్త



కేంద్రం తలపెట్టిన బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియను నిలిపివేయాలని, అట్టి బ్లాకులను సింగరేణికి కేటాయించాలని తెలంగాణ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రగిరి శంకర్ కోరారు. 135 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి నేడు వేలం పాటలోకి నెట్టివేయబడుతుందని, గతంలో ఎన్నడూ లేని విధంగా వేలం పాటలను నిర్వహించటం సరికాదన్నారు. కేవలం గుత్తేదారులకు కట్టబెట్టడం కోసం కేంద్రం వేలం పాటలను నిర్వహిస్తుందని ఆరోపించారు. నూతన మైనింగ్ విధానంను అమలులోకి తీసుకువచ్చిన కేంద్రం దేశంలోని బొగ్గు బ్లాకులను వేలం పాట నిర్వహిస్తుందని, చరిత్ర కలిగి, అపార అనుభవం కలిగిన సింగరేణికి బొగ్గు బ్లాకులను కేటాయించాలని కోరారు. బొగ్గు బ్లాకుల వేలంను రద్దు చేసి సింగరేణికి కేటాయించని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని శంకర్ వెల్లడించారు.

# బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించాలి

## రెండవ రోజుకు చేరిన దీక్షలు

భూపాలపల్లి, జూలై08, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఉన్న 60 బొగ్గు బ్లాకులను వేలం వేయటాన్ని నిరసిస్తూ ఏఐటియుసి ఆద్వర్యంలో సింగరేణి కార్యాలయం ముందు ఏఐటియుసి చేపట్టిన రిలే నిరాహారదీక్షలు రెండవ రోజుకు చేరాయి. సోమవారం కేటికే ఓసీపీ 3 ఫిట్ కమిటీ ఆద్వర్యంలో రెండో రోజు రిలే నిరాహార దీక్షలలో పాల్గొన్నారు. ఈ దీక్షలను ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరాజు సతీష్, నూకల చంద్రమౌళి, సుధాకర్‌రెడ్డిలు కార్మికులకు దండలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మదుగాని విజేందర్, ఫిట్ సెక్రటరీలు ఎల్ శంకర్, ఎస్ కృష్ణారెడ్డి, మహేందర్‌రావు, సుంకరి శ్రీను, నరేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు

## -గణపురం ఎస్సై మచ్చ సాంబమూర్తి

గణపురం, జూలై 8, ప్రభాతవార్త



వాహనదారులు నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని గణపురం ఎస్సై మచ్చ సాంబమూర్తి అన్నారు. సోమవారం భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు మండలంలోని ప్రధాన రహదాలుల వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టి సరైన పత్రాలు, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్సై సాంబమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... వాహనాలు కలిగి ఉన్న ప్రతి వ్యక్తి వాహనాలకి ప్రభుత్వం సూచించిన పద్దతిలో నెంబర్ ప్లేటు అమర్చుకోవాలని, తప్పుడు నెంబర్ ప్లేట్లు పెట్టడం, ఫ్యాన్సీ డిజైన్లలో రాయించినా వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లపై పోలీస్ నిఘా ఉంటుంది

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

మహబూబాబాద్,జూలై8,(ప్రభాతవార్త)

జిల్లాలోని రౌడీషీటర్లపై పోలీస్ నిఘా తప్పనిసరిగా ఉంటుందని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. సోమవారం టౌన్ పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఎవరైనా అల్లర్లు, గొడవలు, భూతగాదాలు, అలజడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. రౌడీషీటర్లుగా నమోదైన వారు సంబందిత స్టేషన్‌లో సంతకాలు చేస్తూ ఉండాలన్నారు. బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో స్టేషన్ అధికారి అనుమతి



తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రౌడీషీటర్ల కదలికలపై అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకొని బైండోవర్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు ఎస్పి జోగుల చెన్నయ్య, టౌన్ సిఐ దేవేందర్, ఎస్సై, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలి

మహబూబాబాద్ న్యూస్‌సెంటర్,జూలై8,(ప్రభాతవార్త)



బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు. సోమవారం జిల్లాకేంద్రంలోని జగన్నాథం భవన్‌లో తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు నీలం కృష్ణవేణి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ వెలిశాల సుధాకర్‌తో కలసి వారు మాట్లాడుతూ ఈ నెల 10న దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల డిమాండ్స్‌డేలో ఐకెపి వివోఏలు పాల్గొనాలన్నారు. మూడవసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను మరింత వేగంగా అమలుచేయుటకు పూనుకుందని విమర్శించారు. కార్మికులను కట్టుబానిసలుగా మార్చే లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు. ఐకెపి వివోఏలను కార్మికులుగా గుర్తించి కనీ వేతనం రూ.26వేలు అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింత మౌనిక, కోశాధికారి ఆకుల వసంత, హస్మంతు, అనిత, మనోహర్, రాధిక, పద్మ, అరుణ, భారతి, లలిత, వీరలక్ష్మి, ఉపేందర్, శ్రీను, కృష్ణకుమారి, సుజాత, కవిత, భారతి, కామాక్షి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

మరిపెడ,జూలై8,(ప్రభాతవార్త)



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాలను అర్హులైన గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు కాలనీ అంగన్వాడి టీచర్ కారంపూడి శ్రీమతి అన్నారు. సోమవారం మున్సిపాలిటి కేంద్రంలోని బ్యాంకుకాలనీ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. సమతుల్య ఆహారంతో పిల్లల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ఆటపాటలతో పాటు విద్యను నేర్పడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శృతి, రాధిక, మరియమ్మ, స్రవంతి, ఏకాంబరం, హెల్పర్ మాధవి పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాల్లో నలంద విద్యార్థుల ప్రభంజనం

మహబూబాబాద్ రూరల్,జూలై8,(ప్రభాతవార్త)



కాకతీయ యూనివర్సిటీ విడుదల చేసిన 6వ సెమిస్టర్ ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలల విద్యార్థులు విజయ దుందుబి మోగించారని కళాశాల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొత్తం 100మంది డిస్టింక్షన్‌లు సాదించారన్నారు. మెకల జాగృతి బిజెడ్సిలో 8.77, అలువాల మౌనిక 8.68, అమాద మంజుల 8.66, ఇస్లావత్ శిరీష 8.66 పాయింట్లు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై.కృష్ణప్రసాద్, వైస్‌ప్రిన్సిపాల్ కె.బి శంకర్, పారామెడికల్ ఇంచార్జ్ కృష్ణారావు, అధ్యాపక బృందం రమేష్, గౌస్‌పాషా, శ్రీపాల్‌రెడ్డి, ఉప్పలయ్య, ముత్తయ్య, రాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వనమహోత్సవం

మహబూబాబాద్,జూలై8,(ప్రభాతవార్త)




ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, ప్రిన్సిపాల్ కలసి మొక్కలు నాటారు. అనంతరం ప్రిన్సిపాల్ నాయిని వీరేందర్ మాట్లాడుతూ వాతావరణంలో జరుగుతున్న మార్పులకు ప్రధాన కారణం చెట్లను నరికివేయడం అన్నారు. ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు, పెళ్లిరోజులకు గుర్తుగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గోవిందు సుధాకర్, అధ్యాపకులు గుండమల్ల మధు, షాహిద్, రాజేందర్, అప్పారావు, తిరుపతి, ప్రేమ్‌కుమార్, రమేష్, సరిత, హసీనాబేగం, ఆండాలు, సుశీల, ఆయేషా హాతర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ధరఖాస్తులను పరిశీలించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

మహబూబాబాద్,జూలై8,(ప్రభాతవార్త)



ప్రజావాణి పిర్యాదులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం ప్రజావాణిలో భాగంగా ప్రజలను నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు సూచించారు. కాగా రెవెన్యూశాఖ 50, డిఆర్డిఏ 10, విద్యుత్‌శాఖ 2, మున్సిపల్ శాఖ 8, పోలీస్ 2, వైద్యఆరోగ్యశాఖ 1 తదితర విభాగాలకు చెందిన మొత్తం 205 ధరకాస్తులు వచ్చాయని పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్స‌ల్‌టోప్పో, డేవిడ్, జెడ్పి సీఈవో నర్మద, సిపిఓ సుబ్బారావు, జిల్లా వైద్యశాఖ అధికారిని డాక్టర్ కళావతిబాయి, డివిహెచ్‌ఓ మరియన్న, డిఈవో రామారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి ప్రకృతిని కాపాడాలి

**-హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న**

మహబూబాబాద్ న్యూస్‌సెంటర్,జూలై8,(ప్రభాతవార్త)

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ప్రకృతిని కాపాడాలని హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న అన్నారు. సోమవారం వన్యప్రాణి సంరక్షణ మండలి రాష్ట్ర కమిటీ సభ్యుడు బానోత్ రవికుమార్, కళ్లెం వీరారెడ్డిల జన్మదినం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ స్థానిక ఇందిరానగర్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరిత్యాల వల్ల మనుషులు ప్రాణాలు కోల్పోతున్నారని, అదే విధంగా కోట్లాది ఆస్తులకు నష్టం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటడమే కాకుండా వాటిని వారే సంరక్షించి భావితరాలకు ప్రకృతిని ప్రసాదించాలన్నారు. అత్యధికంగా ఆక్సీజన్ ఇచ్చే చెట్లు రేల,నేరేడు,కానుగ,వేప,చింత మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, సంపత్‌కుమార్, దైద హర్షిత్, హర్షిక, కాలనీవాసులు పాల్గొన్నారు.



## అంగన్వాడిల రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ పెంచాలి

మహబూబాబాద్,జూలై8,(ప్రభాతవార్త)



అంగన్వాడి టీచర్‌లకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ పెంచి టీచర్‌లకు రెండులక్షలు, ఆయాలకు రూ.లక్ష ఇవ్వాలని అంగన్వాడి టీచర్స్,హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి స్నేహబిందు, సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజులు డిమాండ్ చేశారు. సోమవారం సంబందిత వినతిపత్రాన్ని జిల్లా సంక్షేమశాఖ కార్యాలయంలో సిబ్బంది రాజుకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగుల సమ్మె సందర్భంగా అంగన్వాడి టీచర్లకు రూ.రెండులక్షలు, హెల్పర్‌లకు రూ. లక్ష పెన్షన్ సౌకర్యం హామి ఇచ్చిందని అనంతరం ప్రభుత్వం మారి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయి ఏడు నెలలు గడుస్తున్నా అంగన్వాడిల పట్ల కక్షపూరితంగా పాత జీవో 10ని తీసుకవచ్చి అతితక్కువ డబ్బులు ఇచ్చి 65సంవత్సరాలు దాటిన వారందరిని నిర్భందంగా జూలై 1 నుండి ఇంటికి పంపాలని నిర్ణయించడం దుర్మార్గం అన్నారు. అంగన్వాడిలకు గత ప్రభుత్వం ఇచ్చిన హామి ప్రకారం రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ పెంచాలని, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని లేనియెడల పెద్దఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతమ్మ, మంగ, ఎల్లమ్మ, మంగమ్మ, వీరమ్మ, అలీమ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి

**-వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే మురళినాయక్**

మహబూబాబాద్,జూలై8,(ప్రభాతవార్త)



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతిని పురస్కరించుకొని సోమవారం నియోజకవర్గ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేశారు. నేటి తరానికి ఆయన దిక్సూచిలాంటి వారు అని కొనియాడారు. నాయకులు ఖలీల్, ఎద్ల రమేష్, శంతన్ రామరాజు, బోల్ల రాజు, గోనె శ్యామ్, సుదర్శనచారి, పద్మం ప్రవీణ్, శ్రీనివాస్, రాములు, దిలీప్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్చు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

నెల్లికుదురు, జూలై 8, ప్రభాతవార్త

మండలంలోని నైనాల గ్రామ స్టేజీ వద్ద నుండి గ్రామంలోకి ఆర్చు కిందుగా వెళ్ళడానికి గాను నిర్మాణం చేపట్టబోతున్న ఆర్చు నిర్మాణానికి స్దానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ చేతుల మీదుగా భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.కాగ అర్చును నైనాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జాగిరి యాకసాయిలు వారి తాత కొమ్మనబోయిన లింగయ్య జ్ఞాపకార్దం రూ.5లక్షల పైచిలుకు స్వంత ఖర్చుతో నిర్మాణం చేపడుతున్నారు.ఈ సందర్భంగా యాకసాయిలు మాట్లాడుతూ..తమ గ్రామానికి కొద్ది దూరంలో కోరగుట్టపై స్వయంభుగా వెలిసిన వెంకటేశ్వరస్వామికి సంభందించిన ఆర్చు నిర్మాణం చేపడుతున్నామని, గ్రామంలో సంక్రాంతి పడుగకు వెంకటేశ్వరస్వామి జాతరను అంగరంగ



డైభోవంగా ప్రతియేట నిర్వహించుకుంటామని, ఈ క్రమంలో జాతరలోపు ఈఆర్చు నిర్మాణంను పూర్తి చేయాలనే లక్ష్యంతో తాము ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు నాయిని సత్యపాల్‌రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,మాజీ వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మద్ది రాజేష్,ఓబిసి మండల అధ్యక్షులు వరిపెల్లి పూర్ణచందర్,మండల యూత్ అద్యక్షులు గోగుల అశోక్,గంగిడి ఎల్లారెడ్డి,జిలుకర యాలాద్రీ ,దాసరి ప్రకాష్,కొప్పు శ్రీను,గ్రామ నాయకులు పెరుమాండ్ల సమరం,మాజీ ఎంపిటీసి యాకయ్య, మాజీ సర్పంచ్ భద్రయ్య, పెరుమాండ్ల యాకయ్య,బొంతలి యాకన్న, నంగునూరి రవి,దండంపెల్లి వెంకటసాయిలు, ఆకుల లింగయ్య, మహేందర్, సోమయ్య, శోభన్,యూత్ అద్యక్షులు ఏర్పుల క్రిష్ణ,వడ్డెర సంఘం మండల అధ్యక్షులు సూర సందీఫ్,శ్రీకాంత్‌లతో గ్రామప్రజలు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రజావాణి మొబైల్ యాప్

నెల్లికుదురు, జూలై 8, ప్రభాతవార్త



విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారానికి నూతనంగా విద్యుత్ విభాగంలో విద్యుత్ ప్రజావాణి మోబైల్ యాఫ్ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు ఇంచార్జీ డైరెక్టర్ ప్రాజెక్టు కెన్ గుట్ట సిజిఎం సదన్‌లాల్ తెలిపారు. సోమవారం ఈ మేరకు మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్లో నిర్వహించిన విద్యుత్ ప్రజావాణి కార్యక్రమంకు సంబంధించిన పలువిషయాలను ఏడి పాపిరెడ్డి,ఏఈ సిందును అడిగి తెలుసుకున్నారు.అనంతరం మండలంలోని నైనాల స్టేజీవద్దకు ఓ కార్యక్రమ భూమి పూజ పనుల నిమిత్తం విచ్చేసిన స్దానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్‌ను మర్యాధ పూర్వకంగా కలుసుకుని మోబైల్ యాఫ్ సేవలను వివరిస్తూ,మండలంలోని నల్లగుట్టతండాలో జరుగుతున్న విద్యుత్ పనుల పురోగతిని,సబ్‌స్టేషన్లల నుండి విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన,నిరంతర విద్యుత్‌ను అందించనున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ ఎస్సి నరేష్,డిఈ మదుసూదన్,డిఈ కన్‌స్ట్రక్షన్ హర్జిలతోపాటు స్దానిక విద్యుత్ సిబ్బంది నెల్లికుదురు లైన్‌మెన్ చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిపి,సర్పంచ్‌లకు సన్మానం

### పాఠశాలలో అక్షరభ్యాసం

నెల్లికుదురు, జూలై 8,ప్రభాతవార్త

మండలంలోని మేచరాజుపల్లి గ్రామంలోని ఉన్నతపాఠశాలలో మాజీ ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు,సర్పంచ్ వెలిశాల లక్ష్మిదేవెందర్‌రాలకు 5సంవత్సరాలు దిగ్విజంగా పదివికాలం పూరి చేసుకోవడంతోపాటు పాఠశాలకు వారు అందించిన సేవలను గుర్తుకు చేస్తూ వారిని శాలువాలతో సన్మానం కార్యక్రమంను పాఠశాల బృందంతో కలిసి నిర్వహించినట్లు పాఠశాల ఎచ్‌ఎం మంగతాయి తెలిపారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ...ప్రాథమిక పాఠశాలలోని చిన్నారులకు వందేమాతరం పౌండేషన్ రవీందర్ సహాకారంతో పలుకలు,పూజా సామాగ్రిని అందచేయగా మాజీ ఎంపిపి,మాజీ సర్పంచ్ చేతుల మీదుగా అక్షరభ్యాసం చేపించామని,పాఠశాలలో స్మార్టు టివి సేవలను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఎచ్‌ఎం సంపత్‌రావు,ఉభయ పాఠశాలల చైర్‌పర్సన్లు కవిత, ఉపాధ్యాయులు శశిధర్,సుల్దానా, చాంద్, స్వామి, కరుణాకర్, జనిత, హరిసింగ్, రాజు,శఫిక్,జీవన్,రమేష్,స్వప్న,రజిత,శ్రావణితోపాటు విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.



## గోశాలలో నలుగుతున్న గోవులను కాపాడండి

తొర్రూరు,జులై 08,ప్రభాతవార్త



తొర్రూరు పట్టణంలో ఉన్న గోశాలలో గోవులు వర్షానికి తడిసి,ఎండకు ఎండుతూ సరియైన వసతులు లేక తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నాయని గోశాల నిర్వాహకులు తక్షణమే రాజీనామా చేసి నూతన కమిటీని నియమించి గోమాలను కాపాడలని సాధు సంతులు సోమవారం తొర్రూరు పట్టణంలో స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి గెస్టుహౌస్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గోశాల వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తొర్రూరు గోశాల దుస్థితిపై అధికారులు స్పందించి నిర్వాకులపై క్రిమనల్ చర్యలు తీసుకోవాలని డామాండ్ చేశారు.గోవ్శాల అకౌంట్‌లో లక్షల రూపాయలు ఉన్నప్పటికి గోమాతల సంరక్షణ కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా గోమాతల సంరక్షణ కోసం కాకుండా కేవలం వ్యాపార ధోరణితో వ్యవహరిస్తున్నారు.విమర్శించారు.ఇప్పటికైనా గోశాల నిర్వాహకులు తక్షణమే స్పందించి గోమాతల సంరక్షణ కోసం చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సాధు సంతుల ఆగ్రహానికి గురి కావాల్సి ఉంటుంది అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్వామి అరిహోం,స్వామి అతిదేశ్వర పర్వత స్వామి,నాగనందగిరి స్వామి,వెంకటదత్తానంద స్వామి,దేవకీ మాతాజీ,పద్మ మాతాజీ,రాష్ట్రీయ హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు మండల భూపాల్,రణధీర్,సర్వజీ మాతాజీ,భూలక్ష్మి మాతాజీ, నాగాసాధువు, జ్ఞాన ప్రసూనానంద మాతాజీ,లతో పాటు వివిధ మఠాలకు చెందిన స్వామీజీలు పాల్గొన్నారు.

## చిన్ననాగరంలో వైఎస్సాఆర్ జయంతి

ఇనుగుర్తి,జూలై 8, ప్రభాతవార్త



మండలంలోని చిన్ననాగారం గ్రామంలో ఉమ్మడి ఏపి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని సోమవారం పలువురు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించిన అనంతరం పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బైరు అశోక్,దాసరి ప్రకాష్,ఎంపిటీసి కదిరే జగన్,గంజి రాజేందర్‌రెడ్డి,చిన్నాల కట్టయ్య,కాలేరు శివాజీ,గుండ్ల నర్సయ్య,బైరు రాజేష్,మాదగాని ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## సంక్షేమ పాలనకు బాటలు వేసిన వైఎస్ఆర్

తొర్రూరు,జులై 08,ప్రభాతవార్త,



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి సంక్షేమ సానకు బాటలు వేశారని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమా రాజశేఖర్‌లు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాయంలో సోమవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైయస్ రాజశేఖట్ రెడ్డి అన్నారు.2004 నుండి2009 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేవాడని,తన పాలనలో రైతులకు ఉచిత కరెంటు,రైతు రుణమాఫీ,గ్రామీణ ప్రజలకు ఆరోగ్య భీమా,దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఉచిత అంబులెన్స్ సేవలు,మహిళలకు తక్కువ వడ్డీ రుణాలు,ఇందిరమ్మ ఇండ్లు,పేద విద్యార్థులకు అండగా ఉంటూ కళాశాలలకు ఫీజు దియంబర్స్‌మెంట్,ఆరోగ్యశ్రీ,జలయజ్ఞం,చిన్న నీటిపారుదల ప్రాజెక్టులు నిర్మించడం జరిగిందన్నారు.పేదల సంక్షేమం కోసం పాటుపడిన వైయస్సార్‌ను తెలుగు రాష్ట్రాల ప్రజలు మరువలేరని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు,మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య,మున్సిపల్ కౌన్సిలర్లు భూసాని రాము,నర్కూటి గజానంద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజి విజయపాల్‌రెడ్డి,గుండాల నరసయ్య,కందాడి అచ్చిరెడ్డి,మేరుగు మల్లేశం గౌడ్,ధారావత్ సోమన్న, పింగిలి ఉష,వెంకటాచారి,ముద్దసాని సురేష్,వెన్నం సోమిరెడ్డి, సురేందర్, రావుల కిషన్ రెడ్డి,శీలం హరిత,ఇమ్మడి శ్రీనివాస్, రాములమ్మ ,వెంకటేశ్వర్లు,రవీందర్‌రెడ్డి,షేక్,ఎనగందుల శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, వెలుగు మహేశ్వరి,వై.శ్రీనివాస్ అనిత,ప్రవీణ్ రెడ్డి,రోహిన్, సతీష్,చంటి,ఆకుల రవి,సుమలత,తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలనకు బాటలు వేసిన వైఎస్ఆర్

తొర్రూరు,జులై 08,ప్రభాతవార్త



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి సంక్షేమ సానకు బాటలు వేశారని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమా రాజశేఖర్‌లు అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాయంలో సోమవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైయస్ రాజశేఖట్ రెడ్డి అన్నారు.2004 నుండి2009 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేవాడని, తన పాలనలో రైతులకు ఉచిత కరెంటు,రైతు రుణమాఫీ,గ్రామీణ ప్రజలకు ఆరోగ్య భీమా,దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఉచిత అంబులెన్స్ సేవలు,మహిళలకు తక్కువ వడ్డీ రుణాలు,ఇందిరమ్మ ఇండ్లు, పేద విద్యార్థులకు అండగా ఉంటూ కళాశాలలకు ఫీజు దియంబర్స్‌మెంట్,ఆరోగ్యశ్రీ,జలయజ్ఞం,చిన్న నీటిపారుదల ప్రాజెక్టులు నిర్మించడం జరిగిందన్నారు.పేదల సంక్షేమం కోసం పాటుపడిన వైయస్సార్‌ను తెలుగు రాష్ట్రాల ప్రజలు మరువలేరని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు,మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య,మున్సిపల్ కౌన్సిలర్లు భూసాని రాము,నర్కూటి గజానంద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గంజి విజయపాల్‌రెడ్డి,గుండాల నరసయ్య,కందాడి అచ్చిరెడ్డి,మేరుగు మల్లేశం గౌడ్,ధారావత్ సోమన్న, పింగిలి ఉష,వెంకటాచారి,ముద్దసాని సురేష్,వెన్నం సోమిరెడ్డి, సురేందర్,రావుల కిషన్ రెడ్డి,శీలం హరిత,ఇమ్మడి శ్రీనివాస్, రాములమ్మ,వెంకటేశ్వర్లు,రవీందర్‌రెడ్డి,షేక్,ఎనగందుల శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్,వెలుగు మహేశ్వరి,వై.శ్రీనివాస్ అనిత,ప్రవీణ్ రెడ్డి,రోహిన్, సతీష్,చంటి,ఆకుల రవి,సుమలత,తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్ విడుదల చేయనున్న ప్రభుత్వం

## -ఎమ్మెల్యే మురళీనాయక్

*గూడూరు,జూలై8,ప్రభాతవార్త*



రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం త్వరలో తీపికబురు అందివ్వనుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ అన్నారు. సోమవారం మండలంలోని బొల్లెపల్లి గ్రామం నుండి టిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గూడూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయ స్వార్థంతో టిఆర్ఎస్ పార్టీ వారు చెప్పుడు మాటలతో యువత తప్పుదారి పట్టవద్దని తమ బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానంలో భాగంగా త్వరలో ప్రభుత్వం జాబ్‌క్యాలెండర్ విడుదల చేయనుందన్నారు. కొత్తగా పార్టీకి చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ఆగస్టు 15లోగా రైతులకు రుణమాఫి అమలు చేయడం ఖాయం అన్నారు. ఈ విషయంలో టిఆర్ఎస్ పార్టీ వారు లేనిపోని యాగి చేస్తూ నిరుద్యోగ యువతను రెచ్చగొడుతున్నారని టిఆర్ఎస్ తప్పుడు ప్రచారాలను నమ్మవద్దన్నారు. అనంతరం గుండెంగ గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే అక్కడ మృతిచెందిన కందిక పూలమ్మ బౌతికకాయానికి పూలమాల వేసి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు చిట్టే వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ మధు, మార్కెట్ వైస్‌చైర్మన్ నరేష్‌రెడ్డి, నాగరాజుతో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్యశిబిరాలు

*గూడూరు,జూలై8.1*



మండలంలోని అయోధ్యపురం పిహెచ్‌సి ఆధ్వర్యంలో సోమవారం రెండు వైద్య శిభిరాలు వేరువేరుగా నిర్వహించారు. క్షయవ్యాది నిర్మూలన కార్యక్రమంలో భాగంగా పిహెచ్‌సి కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక శిభిరంలో 25మందికి తేమడ పరీక్షలు చేసినట్లు వైద్యాధికారిణి యమున తెలిపారు. అదేవిధంగా సీజనల్ వ్యాదులకు సంబందించి మండలంలోని భూపతిపేట శివారు కారంపోడి తండాలో నిర్వహించిన వైద్యశిభిరంలో 49మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అస్వస్థతో ఉన్న వారికి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. శిభిరం అనంతరం తండాలోని ఇంటింటికి తిరిగిన వైద్య సిబ్బంది సీజనల్ వ్యాదుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించినట్లు తెలిపారు. ఈ శిభిరంలో పిహెచ్‌ఎన్ కోమల, హెచ్‌ఈవో లోక్యానాయక్, సూపర్‌వైజర్లు గణేష్, హేమలత, అరుణమ్మ, రఘు, హెచ్‌ఎలు సర్దార్‌బాబు, నరేందర్‌రెడ్డి, లాలు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ శ్రీరాములు శ్రీనివాస్ మృతి కారకుల వారిని అరెస్టు చెయ్యాలి

## -నిమ్మల మనోహర్

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*




ఎల్కతుర్తి మండల కేంద్రములో భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీరాములు శ్రీనివాస్‌ను మానసికంగా వేధించి ఆత్మహత్యాయత్నంకి పాల్పడేలా చేసిన సీఐ జితేందర్ రెడ్డిపై, కానిస్టేబుల్స్ శేఖర్, శివ, నాగరాజ్, సన్యాసినాయుడు, శుభానిలా మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా చర్యలు తీసుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి హనుమకొండ జిలాన అధ్యక్షులు నిమ్మల మనోహర్ డిమాండ్ చేశారు. అనంతరం తెలంగాణ అంబద్కేర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు, భవన నిర్మాణ కూలీల సంఘం అధ్యక్షులు రేణిగుంట్ల సాంబయ్య, వివిధ దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఎస్ఐ శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వము కోటి రూపాయల ఎక్స్గ్రేషియా, గ్రూప్ 2లో వారి భార్యకు ఉద్యోగం, వారి పిల్లలకు విద్య, వైద్యం గవర్నమెంట్ ద్వారా అందే విధంగా, 5 ఎకరాల భూమి ఉండడానికి ఇల్లు కల్పించాలని దళిత హక్కుల పోరాట సమితి, తెలంగాణ అంబేద్కర్ వాదులు, భవన నిర్మాణ కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు, శనిగరపు రాజకుమారు, రేణిగుంట్ల సాంబయ్య, తండముండయ్య, మర్రి విజయ్, గడ్డం రాజనర్సు, ఎర్ర ప్రకాష్, చదిరం సారంగం, రమేష్, స్వామి, సమ్మయ్య, ఎల్లయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య -కారణాలు తెలియాల్సి ఉంది

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*



ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన తంగళ్లపల్లి రంజిత్(28) ఇంట్లో కుటుంబ వ్యవహారంపై ఎవరు లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలకు వెళితే మండల కేంద్రానిఎకి చెందిన తంగేళ్లపల్లి రంజిత్ గత కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులతో బాధ పడేవారని స్నేహితులు తెలుపుగా మృతి చెందిన ఈ విషయంపై కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పంచనామ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. మృతునికి భార్య, ఒక కుమారుడు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మనబుతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎంకు తరలించగా మృతిచెందిన కారణాలు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మొక్కలు జివాకోటికి జీవా ఆధారం

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*

ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి మిల్కూరి గణపతి, గ్రామ సిబ్బంది పాల్గొని గ్రామ ప్రజలకు పండ్ల మొక్కలతో పాటు ఇతర మొక్కలను పంచారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి మిల్కురి గణపతి మాట్లాడుతూ.. వానాకాలం దృష్టిలో ఉంచుకునిప్రజలు రైతులు మొక్కలను పెంచి జీవా కోటి ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరారు. మొక్కలు కావలసిన వారు గ్రామపంచాయతీ సిబ్బందిని గాని, అధికారులను గాని సంప్రదించి మొక్కలను పెంచుకోవాలని సందర్భంగా వారు అన్నారు.



# నేరాలు-దారుణాలు

## మూగజీవాన్ని కాపాడబోయి యువకుడు మృతి

*బచ్చన్నపేట, జూలై 8 ప్రభాతవార్త :*

పశువులను మేపేందుకు వెళ్లిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు తన గేదెతోపాటు కరెంట్‌షాక్‌కు గురై మృతిచెందిన సంఘటన బచ్చన్నపేట మండలం నారాయణపురం గ్రామంలో జరిగింది. నారాయణపురం గ్రామానికి చెందిన జంగిడి పార్వతమ్మకు ముగ్గురు కుమారులలో మొదటి కుమారుడు స్వామి (32) రోజవారిలా ఉదయమే పశువులను మేపేందుకు బావివద్దకు తీసుకవెళ్లగా మాసపేట బుచ్చిరెడ్డి భూమిలో కరెంటు తీగలు కిందికి వేలాడి ఉండగా ఆ తీగలకు బర్రె కొమ్ము ప్రమాదవశాత్తు తగిలి ఉండగా దానిని తొలగించడానికి వెళ్లిన స్వామి బర్రెతోపాటు కరెంట్‌షాక్ కు గురై అక్కడికక్కడే మృతిచెందారు. గమనించిన స్థానికులు వెంటనే కరెంటు సరఫరా నిలిపివేశారు. ఈవిషయమై సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు స్వామి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

*నెక్కొండ, జులై 8, ప్రభాతవార్త*

గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల కేంద్రం నెక్కొండలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం నెక్కొండ రైల్వే స్టేషన్ ముందు ఒక గుర్తు తెలియని వ్యక్తి చనిపోయి ఉండగా నెక్కొండ గ్రామపంచాయతీ సెక్రటరి డీ.సదానందం దరఖాస్తు మేరకు కేసు నమోదైంది. చనిపోయిన వ్యక్తి యాకుడు అని వయస్సు అందాజ 70 సంవత్సరాలు ఎత్తు 5 అడుగులు ఉంటుందని తెలిపారు. సదరు వ్యక్తి బక్కపలచగా ఉండి గడ్డం, తలవెంట్రుకలు నెరిసి ఉన్నాయి. అట్టి వ్యక్తి అనారోగ్య కారణాలతో చనిపోయి ఉండవచ్చునని తెలిపారు. కావున ఇట్టి వ్యక్తి వివరాలు తెలిసినచో నెక్కొండ పోలీస్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

## రోటరీక్లబ్ ఆధ్వర్యంలో సైకిళ్ల పంపిణీ

*గంగారం,జూలై8,ప్రభాతవార్త*



మండలానికి చెందిన పలువురు పేద విద్యార్థులకు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. పాఠశాలకు నడుచుకుంటూ వెళ్లే ఐదుగురు విద్యార్థినిలకు ఈ సైకిళ్లను పంపిణీ చేశారు. కోదండరామాలయ చైర్మన్ సురేష్ సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు అమూల్య, వైష్ణవి, పూజిత, కీర్తన, జాస్మితలకు సైకిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట రోటరీక్లబ్ ప్రసిడెంట్ బాదం రంజిత్, క్లబ్ గవర్నర్ ఇరుకుల కోటేశ్వరరావు, రామాలయ కమిటీ వైస్‌చైర్మన్ ప్రతాపని శ్రీకాంత్, కోమట్లగూడెం గ్రంథాలయ చైర్మన్ పల్లె సురేష్, రోటరీక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్లయ్యకు మాదిగ ఉద్యమ వీరుని అవార్డు

*గూడూరు,జూలై8,ప్రభాతవార్త*

గూడూరు ఎస్సికాలనీకి చెందిన ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ ఎల్లయ్యను మాదిగ ఉద్యమ వీరుడు అవార్డుతో సత్కరించారు. ఎమ్మార్పిఎస్ టిఎస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ సంస్థ అధ్యక్షుడు మేడి పాపయ్య చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గూడూరు ఎమ్మార్పిఎస్ నాయకులు కూడా సన్మానించారు. బోడ ఎల్లయ్య వెంట నెమలి సాంబయ్య, చప్పట్ల రాము, బోడ రవివర్మ, ఎల్లంకి మల్లయ్య, పొలెపాక యాకయ్య, బోడ రణధీర్, యశ్వంత్,



# సింగరేణికి బొగ్గు బ్లాకుల కేటాయింపుకు కేంద్రమంత్రి హామీ

## కేంద్రమంత్రిని కలసిన కార్మిక సంఘాల నాయకులు

*భూపాలపల్లి, జూలై08, ప్రభాతవార్త*

సింగరేణి పరిశ్రమకు నూతన బొగ్గు బ్లాకులను వేలం పాట ద్వారా కేటాయించే విధంగా చూస్తామని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు జాతీయ కార్మిక సంఘాల నాయకులు వెల్లడించారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డిని బీఎంఎస్, ఏఐటియుసి, ఐఎన్ టియుసి కేంద్ర కమిటీ నాయకులు మంద రమా కాంత్, పులి రాజారెడ్డి, వాసిరెడ్డి సీతా రామయ్య, కొరిమి రాజ్ కుమార్, బి జనక్‌ప్రసాద్, నర్సిం హారెడ్డి, రిటైర్డ్ పెన్షన్ సంఘం నాయకులు జేవి దత్తాత్రేయ, కేఆర్‌సిరెడ్డి, వికాస్ కుమార్ యాదవ్ తదితరులు మర్యాద పూర్వకంగా కలసి సింగరేణికి బొగ్గు బ్లాకులను కేటాయించాలని కోరారు. ఈ విషయంలో స్పందించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సింగరేణి పరిశ్రమకు నూతన బొగ్గు బ్లాకులను వేలం పాట ద్వారా సింగరేణి సంస్థకు వచ్చే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ ఆలోచన విధానం మూసి వేసిన బొగ్గు బ్లాకులను తెరిపించి బొగ్గు పరిశ్రమలో భూగర్భ గనుల ద్వారా వాతావరణ కాలుష్యం లేకుండా మానవాళికి నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని, పెన్షన్ విధానంలో సమూలమైన మార్పులకు కృషి చేస్తామని హామీ ఇవ్వటం జరిగిందని అన్నారు. ఒరిస్సా రాష్ట్రంలో సాధించుకున్న బొగ్గు గని నైనీ బ్లాక్ గత నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న అనుమతులు మూడవసారి ప్రభుత్వ ఏర్పాటు అనంతరం 60 రోజులలో ఒరిస్సా సీఎం, ప్రభుత్వ కార్యదర్శితో మాట్లాడి పూర్తి చేసినందుకు అన్ని కార్మిక సంఘాల తరపున కేంద్రమంత్రికి దన్యవాదములు తెలిపారు. ఇప్పటికే వేలంలో పెట్టిన కోయ గూడెం, సత్తుపల్లి 3, శ్రావనపల్లి 3, కళ్యాణఖని బ్లాకులను సింగరేణికి కేటా యించాలని, సత్తుపల్లి బ్లాక్‌ను ప్రవేట్ వ్యక్తులకు ఇస్తే ఓబి పోయటానికి వారికి స్థలం లేదని, ఇల్లందులోని కోల్ బ్లాక్ షెడ్యూల్ ఏరియాలో ఉందని దానిని ప్రవేట్ వాళ్లకు కేటాయించటం చట్టవిరుద్దమని, వాటిని నామినేషన్ పద్దతిలో సింగరేణికి కేటాయించాలని, అలాగే వికే 7, ఇల్లందు 21, ఆర్‌కేపి ఓసీపిలకు పర్యావరణ అనుమతులు రాక ఉత్పత్తి తగ్గుతున్నందున తగు చర్యలు తీసకోవాలని కేంద్రమంత్రికి వివరించారు

సింగరేణి అంశాలను చర్చించుటకు త్వరలో కార్మిక సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసేందుకు సముఖత వ్యక్తం చేసినట్లు వెల్లడించినట్లు బీఎంఎస్ అద్యక్షులు యాదగిరి సత్తయ్య, ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ తెలిపారు.









# బాధితులకు సత్వర న్యాయం అందేలా పనిచేయాలి


**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**-ప్రజా దివాస్ కార్యక్రమంలో 19 ఫిర్యాదులు స్వీకరణ..**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



ప్రజలకు సత్వర న్యాయం అందేలా పోలీసు అధికారులు, సిబ్బంది పనితీరు ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి 19 పిటిషన్లు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్‌ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. భూ తగాదలు, ఆస్థి తగాదాల విషయంలో చట్టప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. ప్రజా దివాస్ ఫిర్యాదులు ఏ మేరు పరిష్కారం ఆయ్యాయో రిపోర్ట్ అంది ంచాలని ఎస్పీ పేర్కొన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తునే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూడాలన్నారు.


















## పర్ణశాల వద్ద ఉప్పొంగిన సీతవాగు

### -సీతమ్మవారి నారచీరల ప్రదేశం నీటిలో మునక

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఛత్తీస్‌ఘడ్‌లో కురిసిన భారీ వర్షాలకు గత రెండు రోజులుగా దుమ్ముగూడెం మండలంలో పడుతున్నవర్షాలకు పలు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. పర్ణశాల వద్ద సీతవాగు ఉప్పొంగడంతో సీతమ్మవారి నారచీరల ప్రదేశం మొత్తం నీటిలో మునిగింది. దీంతో పర్ణశాలకు వచ్చి యాత్రికులకు సీతమ్మవారి నారచీరల ప్రదేశం, సందర్శన అధికారులు నిలిపివేశారు. సీతమ్మవారి సీతవాగు ఉన్న నారచీరల ప్రదేశంలో సీతమ్మ వారి విగ్రహం, శ్రీరాముని రాతి సింహాసనం, సూర్పనక చెట్టు ప్రాంతం, ఆ ప్రాంతంలో పలు దుకాణ సముదాయాలు, నీటిలో మునిగాయి.

## అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా పొదెం నియామకం పట్ల హర్షం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మరియు భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పదవి వరించడం పట్ల కాంగ్రెస్ పార్టీ భద్రాచలం యూత్ నాయకుడు, పాత మార్కెట్ వర్తక సంఘం సభ్యుడు కలిగినిడి వినోద్ హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యేగా ఉన్న పొదెం వీరయ్యను ఎన్ని ప్రలోభాలు పెట్టినా, ఇబ్బందులకు గురి చేసిన వెనుతిరగ లేదని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కష్టం అని తెలిసినా, ఏ సమయంలో పిలిచినా పలికే నాయకుడు పొదెం వీరయ్య అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ విధేయతకు పట్టం కట్టడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా పొదెం వీరయ్యకు వినోద్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

సారపాక, ప్రభాతవార్త :



ఓ వైపు వర్షాలు, మరోవైపు సీనల్ వ్యాధులు ప్రబలడంతో సారపాక పంచాయతీ కార్యదర్శి మహేష్ ఆధ్వర్యంలో సోమవారం ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఆదివారం గాంధీనగర్ పాలకేంద్రంకు చెందిన ఓ వ్యక్తి తీవ్ర జ్వరంతో మరణించిన వారి ఇంటి ముందుతో పాటు గాంధీనగర్ ప్రాంతంలో లార్వా నిరోధక రసాయనాలతో పాటు బ్లీచింగ్ చల్లారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. వర్షాకాలం కాబట్టి ఇంటి ముందు మరుగు నీరు, చెత్తను నిల్వ ఉంచుకోకుండా ఉండాలని, ప్రతి రోజు పంచాయతీ చెత్తను సేకరించే వాహనంలో తడి చెత్త, పొడి చెత్తను వేరు వేరుగా వేయాలని, డ్రైనేజీ శుభ్ర పరిచే పనులు ఎప్పటికప్పుడు చేస్తామని అన్నారు.



## విద్యార్థుల భవిష్యత్‌కు మార్గదర్శకులు కావాలి

### -జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌భాషా

జనగామ టౌన్, జూలై 8 ప్రభాతవార్త :



విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా వారి భవిష్యత్ తీర్చిదిద్దేందుకు గాను పక్కా ప్రణాళిక రూపొందించే మార్గదర్శకులు కావాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని ఏకశిల కళాశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్య వార్షిక ప్రణాళిక కార్యక్రమం ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్‌తో నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యను పటిష్టపర్చాల్సిన అవసరం ఉన్నందున పక్కా ప్రణాళిక రూపంలో చేపట్టాలన్నారు. విద్యార్థుల ఆలోచనకు పదునుపెట్టే విభిన్న కార్యక్రమాలు చేపడుతూ స్ఫూర్తిగా నిలువాలన్నారు. అందుకు ముందు ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, యాక్షన్‌ప్లాన్ రూపొందించుకోవాలన్నారు. విద్యార్థుల మేధాశక్తి కి పదును పెట్టేలా ప్రతిభాపాటవాలను పెంపొందించేందుకు ఏబీసీ విభాగాలుగా విభజించి సీ విద్యార్థులను బి విభాగంలోకి బి విభాగంలోని విద్యార్థులను ఎ విభాగంలోకి తీసుకవచ్చేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. విద్యార్థులలో వందవాతం ఫలితాలు రాబట్టేందుకు క్లాస్ టీచర్ కృషిచేయాలని సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలన్నారు. నాణ్యమైన విద్యాబోధన తప్పనిసరిగా జరగాలన్నారు. విద్యార్థులలో పౌష్టికాహారం లోపం లేకుండా చర్యలు తీసుకోవడం కూడా ఎంతో అవసరం అన్నారు. అందుకు పాఠశాల వాతావరణం దోహదం చేస్తుందన్నారు. విద్యార్థులలో చైతన్యం కొరకు క్షేత్రస్థాయి పర్యటనలు అవసరమని, క్విజ్, వ్యాసరచన, వక్తృత్వం వంటి పోటీలు చేపట్టాలన్నారు. విద్యార్థుల ఉల్లాసానికి సమావేశాలు ఏర్పాటు చేయాలని, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని, అలాగే క్రమశిక్షణతోపాటు మాతృభాషపై పట్టుపెంచేందుకు తెలంగాణ భాషా దినోత్సవం, బాలికల విద్యా దినోత్సవాలు, మాతృభాష దినోత్సవాలు, సైన్స్ దినోత్సవం, క్రీడల దినోత్సవం వంటి వివిధ కార్యకలాపాలను నిర్వహించాలన్నారు. అదేవిధంగా విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని, వెనుకబడిన విద్యార్థులపట్ల ప్రత్యేక శ్రద్ద చూపుతు వారి అభ్యున్నతికి కృషిచేయాలన్నారు. బుక్ రివ్యూ, ప్రాజెక్టు వర్క్ వాటితో పాఠ్యాంశ బోధన జరగాలని, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు దోహదపడుతాయన్నారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాల్, కేజీబీవీ మోడల్‌స్కూల్స్ ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ ఆత్మహత్య కారకులను కఠినంగా శిక్షించాలి

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



అశ్వరావుపేట్ ఎస్ఐ ఆత్మహత్య కు కారకులను కఠినంగా శిక్షించాలని జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. సోమవారం జేఏసీ సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హుస్నాబాద్ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అశ్వరావుపేటలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్రీరాముల శ్రీను వాసును కులం పేరుతో దూషించి మానసికంగా, శారీరకంగా వేధించిన సీఐ జితేందర్ రెడ్డిని అత్యా నేరం కింద నమోదు చేసి, ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించి హైకోర్టు జడ్జితో విచారణ జరిపించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మృతుడి ఎస్సై కుటుంబానికి ఐదు కోట్ల ఎక్స్గ్రేషియా ఇచ్చి పిల్లల చదువుకు పూర్తిగా ప్రభుత్వం భరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య, డాక్టర్ యదులాపురం తిరుపతి, మాట్ల వెంకటస్వామి, ఖండే సుధాకర్, చెప్యాల ప్రకాష్, రేణిగుంట్ల బిక్షపతి, ముప్పు రమేష్, బడుగు బలహీన వర్గ నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో కనిపించని వైఎస్ జయంతి

### వైఎస్‌ను మరిచిన మండల కాంగ్రేస్ నాయకులు

దంతాలపల్లి,జూలై 8, ప్రభాతవార్త

ఎవరిపేరు చెపితే వ్యవసాయానికి ఉచిత విద్యుత్,ఆరోగ్య శ్రీ,108 అంబులెన్సు,ఫీజు రియంబర్సుమెంట్,జలయజ్ఞం,మహిళాలకు పావుల వడ్డీకే రుణాలు ఇలా అనేక ప్రజలకవసరమైన సౌకర్యాల సంక్షేమాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో కొలువైన కాంగ్రేస్ వాదియే రాజశేఖర్‌రెడ్డి. ఇంతటి గొప్ప వ్యక్తి జయంతిని రాష్ట్రవ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు.కాంగ్రేస్ పార్టీతో గెలిసిన డోర్నకల్ ఎమ్మెల్యే నియోజవర్గంలోని దంతాలపల్లి మండలంలో మాత్రం కాంగ్రేస్ ఫలితాలను అనుభవిస్తున్న నాయకులు కనీసం ఓఫోటొ పెట్టి దానికి ఓ దండం వేసి నివాళ్ళరించాలనే విషయాన్ని మర్చిపోవడం తీరుపట్ల పలువురు కాంగ్రేస్‌వాదులు ఆగ్రహాం వ్యక్తం చేస్తున్నారు.మండల పార్టీలోని అంతర్గత కుమ్ములాటలే నేడు ఈ పరిస్థితికి దారితీసిందని పలువురు కాంగ్రేస్ నాయకులే బహిరంగంగా చర్చించుకుని ప్రస్తుత తీరుపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వైఎస్సార్ జయంతి వేడుకలు

పాలకుర్తి, జూలై 8 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ 75వ జయంతి సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలకు పావలావడ్డీ రుణాలు,ఆరోగ్య బీమా, జలయజ్ఞం లాంటి మరెన్నో పథకాలను ప్రజలకు అందించిన మహానాయకుడని, ప్రజలకోసం ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనుడని కొనియాడారు. కార్యక్రమంలో పాలకుర్తి సోమేశ్వర టెంపుల్ మాజీ అధ్యక్షుడు చిలువేరు కృష్ణమూరినత, కొడకండ్ల మార్కెట్ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, రాష్ట్ర సేవాదళ్ గుగ్గిళ్ల ఆదినారాయణ, మండల యూత్ అధ్యక్షులు మాదాసు హరీష్, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్‌రెడ్డి, ఓబీసీ సెల్ పులి గణేష్, మండల మహిళా అధ్యక్షురాలు బండిపెల్లి మణెమ్మ, బూమ రంగయ్య, పెనుకొండ రమేష్, పన్నీరు వెంకన్న, గాదరి ఎల్లయ్య, ఎడవెల్లి సోమ మల్లయ్య, మండల యువజన నాయకులు పాల్గొన్నారు.

## చిర్రకుంటకు గండి

### వృధాగా పోతున్న నీరు

### ఆందోళనలో ఆయకట్టు రైతులు

కరకగూడెం,ప్రభాతవార్త:

గతరెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల రాయనపేట గ్రామ శివారులోని చిర్రకుంట చెరువుకు గండిపడింది.ఆయకట్టు రైతులు తెలిపిన వివరాల ప్రకారం చెరువు కట్ట బలహీనంగా ఉండటంతో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి గండి పడిందని తెలిపారు.చెరువు కిందఉన్న పోలాల్లో మట్టి నీటితో కొట్టుకు పోతుందని అధికారులు స్పందించి కట్టకు వెంటనే మరత్తులు చేపట్టాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

